APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 27-11-2024 | సంపుటి : 15 | సంచిక : 141 | పేజీలు : 12 | వెల : 5/-



కేంద్ర విమానయన శాఖ మంత్రిని కలిసిన సీఎం

2లో



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరాటంకంగా వెలువడుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణవ్యాప్తంగా విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.



# కంపు చేస్తున్న ఫార్మా కంపెనీలు!

- జనావాసాల్లో రసాయన వ్యర్థాలు పారబోత
- కలకలం రేపుతున్న దివిస్ వ్యర్థ రసాయనాలు
- పోలీసుల అదుపులో దివిస్ ఫార్మా కంపెనీ ట్యాంకర్
- నేడు పిసిబి అధికారుల శాంపిల్ సేకరణ
- యధేచ్ఛగా వ్యర్థ రసాయనాల ట్యాంకర్ల రవాణా
- దివిస్ ముందు ఇటీవల రైతుల ఆందోళనలు
- పట్టించుకోని నల్గొండ పిసిబి అధికారులు
- లోపాయికారి ఒప్పందంతో దివిస్ ల్యాబ్‌కు అనుకూలంగా నివేదిక
- ఇంజనీర్ వ్యవహార శైలిపై రైతులు, గీత కార్మికుల ఆగ్రహం
- చర్యలు తీసుకోవాలంటూ పి.సి.బి. ఉన్నతాధికారులకు ఫిర్యాదు





**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** కంపెనీల వల్ల వచ్చే కాలుష్యంతో మనుషులే కాదు, పంట పొలాలు, గాలి, నీరు వాతావరణం అంతా కలుషితమై పోతున్నామని గగ్గోలు పెడుతుంటే కాలుష్య నియంత్రణ మండలి అధికారి పరిశ్రమ యాజమాన్యానికే ఒత్తాసు పలుకుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి కూడా మాముళ్ల మత్తులో జోగుతూ ప్రజల అనారోగ్యం బారిన పడుతున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

లోపాయికారి ఒప్పందంతో దివీస్‌కు అనుకూలంగా నివేదిక:

**దివిస్ ల్యాబ్స్ కాలుష్యంతో పచ్చని పల్లెలు**

కాలుష్యకాసారాలుగా మారాయని ఓ వైపు రైతులు, గీత కార్మికులు నిత్యం ఫిర్యాదులతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగి వేసారిపోతున్నారు. లక్షల రూపాయలు ఖర్చుచేసి మరీ న్యాయస్థానాలలో కేసులు వేశారు. దీవిస్ పరిశ్రమ నుండి రూ.500 కోట్లు నష్టపరిహారం చెల్లించే విధంగా న్యాయం చేయాలని కేసులు వేసి తిరుగుతూ ఉంటే ప్రస్తుతం కాలుష్య నియంత్రణ మండలి అధికారి దీవిస్ ల్యాబ్స్ ఎటువంటి కాలుష్యం లేదని క్షేత్రస్థాయిలో సందర్శించ కుండా ఏకపక్షంగా దివిస్ ల్యాబ్ కు అనుకూలంగా నివేదికలు ఇచ్చి గత రెండు సంవత్సరాలుగా ఉత్పత్తులు చేపట్టకుండా మూ సివేతకు సిద్ధంగా ఉన్న మారుతి కాటెక్స్ పరిశ్రమలోనే కాలుష్యం వెలువడుతుందని జాతీయ హరిత ట్రిబ్యునల్ కు తప్పుడు నివేదిక ఇవ్వడంతో కాలుష్య నియంత్రణ మండలి నల్లగొండ ప్రాంతీయ కార్యాలయ అధికారి ఇచ్చిన నివేదికతో న్యాయస్థానం తీర్పులో వెంటనే మారుతి కాటెక్స్ పరిశ్రమను మూసివేయాలని ఆదేశాలు జారీచేశారు. ఇందుకు జాతీయ హరిత ట్రిబ్యునల్ కు దివిస్ ల్యాబ్స్ పరిశ్రమకు అనుకూలంగా నివేదిక రూపొందించడంలో రాష్ట్ర కార్యాలయంలో లీగల్ సెక్షన్

మిగతా 2వ పేజీలో...



# హాస్టళ్లలో మరణమృదంగం?

- రేవంత్. ఎవరిదీ పాపం!
- చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలే
- సీఎం సొంత జిల్లా మక్తల్ - మాగనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మళ్లీ ఫుడ్ పాయిజన్.
- ఆస్పత్రికి 30 మంది విద్యార్థులు తరలింపు
- ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 48 మంది విద్యార్థుల మరణం
- రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ ఫైర్

**నీలగిరివార్త - హైదరాబాద్ :** రేవంత్‌రెడ్డి పాలన హాస్టల్ పిల్లలకు శాపంగా మారిందని బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ విరుచుకుపడ్డారు. హాస్టళ్లలో మరణమృదంగాలు వినిపిస్తుంటే సీఎం రేవంత్ ఢిల్లీలో చక్కర్లు కొడుతున్నారని, ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం, పూర్తిస్థాయి ప్రత్యేక కార్యదర్శిని నియమించకపోవడం హాస్టల్ పిల్లలకు శాపంగా పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి నిరంకుశ పాలనలో ఇప్పటివరకూ 48 మంది హాస్టల్ పిల్లలు తలలు వాల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలేనని స్పష్టం చేశా-రు. దాసోజు శ్రవణ్ ఇంకా ఏమన్నారంటే.. ముఖ్యమంత్రి ఉరఫ్ విద్యాశాఖ మంత్రిహో రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం, అసమర్థత కారణంగా తన స్వంత జిల్లాలో తాజాగా మక్తల్ – మాగనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మళ్లీ ఫుడ్ పాయిజన్. మధ్యాహ్న భోజనం తిని పలువురు విద్యార్థులకు వాంతులు, తల, కడుపు నొప్పితో విలవిలలాడిన విద్యార్థులు. మక్తల్ ఆస్పత్రికి 30 మంది విద్యార్థులను తరలింపు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు

మిగతా 2వ పేజీలో...



## హాస్టల్‌లో దారుణం

- బాలికల సంరక్షణ ప్రశ్నార్థకం?
- కనకవర్షం కురుస్తుందని విద్యార్థినితో నగ్న పూజకు యత్నం!
- పేదరికం ఆసరాగా చేసుకుని వంట మనిషి వడిగట్టిన దారుణం
- మూఢనమ్మకాల ముసుగులో ఈ సంఘటనతో స్థానికంగా తీవ్రకలకలం

2లో



## హైదరాబాద్‌లో ఎరుపెక్కిన రోడ్లు

- జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఘటన
- ఎరుపురంగు కలిసిన నీరు
- మ్యాన్ హెూళ్లలో ఉబికివచ్చిన ఉదంతం

2లో

# పల్లెల్లో స్థానిక ఎన్నికల సందడి!

- ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు బిజీ
- రిజర్వేషన్లు మారే అవకాశం
- మార్పులు చేర్పులకు శ్రీకారం
- ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు కసరత్తు
- విలీన గ్రామాల ఎన్నికల పై ఉత్కంఠ
- సర్వత్రా జోరుగా చర్చ
- స్థానిక పోరుకు సర్వం సంసిద్ధం.
- ఎన్నికల నిర్వహణ తప్పని నేపథ్యం
- బ్యాలెట్ బాక్సులు, ఓటర్ల జాబితాలు ఇప్పటికే సిద్ధం




**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. ఎన్నికల ఏర్పాట్ల కోసం అధికారులు ముమ్మరం చేస్తున్నారు. ఉదాహరణకు ఆదిలాబాద్ జిల్లాలో ఉమ్మడి బ్యాలెట్ బాక్సులు, ఓటర్ జాబితా ఇప్పటికే అధికారులు సిద్ధం జిల్లాలో పంచాయతీ అధికారులు అందుకు అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పంచాయతీల పాలన ఈ ఏడాది జనవరితో ముగియగా, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాలకవర్గాల పదవీకాలం జూలైతో ముగిసింది. సుమారు ఏడాదిగా పల్లెల్లో పాలన లేకపోవడంతో సమస్యలతో సతమవుతున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఈ క్రమంలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఇప్పటినుంచి తమ ప్రయత్నాలను క్షేత్రస్థాయిలో ముమ్మరం చేస్తున్నారు.

**రిజర్వేషన్లు మారే అవకాశం?**

స్థానిక సంస్థలకు ఇప్పుడున్న రిజర్వేషన్లను యధావిధిగా అమలు చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించినప్పటికీ మార్పులు చేర్పులు జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనికి కారణం ప్రభుత్వం బీసీ కుల గణన సర్వే జరుపుతున్నందున జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పంచాయతీ వార్డులు మొదలుకొని ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్ స్థానాల వరకు రిజర్వేషన్లు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంతకాలం రిజర్వేషన్లు అనుకూలించక పోటీకి దూరంగా ఉన్న బీసీ సామాజిక వర్గాలు కులగణన అనంతరం రిజర్వేషన్లు పెరిగే అవకాశం ఉండటంతో పోటీ చేసేందుకు తహతహలాడుతున్నారు. గతంలో కంటే ప్రస్తుతం పోటీ చేనున్న వారి సంఖ్య ఉమ్మడి జిల్లాలో బాగా పెరగనుందని స్థానిక వర్గాల ద్వారా తెలుస్తోంది. దీంతో రిజర్వేషన్లు అనుకూలంగా వస్తాయి అని నమ్మకంతో ప్రజల్లో తమ ఉనికిని చాటుకునేందుకు ఆశావాహులు చాప కింద నీరులా తమ ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటున్నారు. థామస్ అయితే మీ సారి స్థానిక సంస్థల్లో పోటీలో ఉంటున్నట్లు ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు.


**ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు కసరత్తు.**

స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం మొగ్గు చూపుతున్న నేపథ్యంలో ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించిన అనంతరమే సర్పంచ్ ఎన్నికలకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా అధికారులు ఇప్పటికే కసరత్తుల ముమ్మరం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం సవరణ చేయడంతో రిజర్వేషన్లు పదేళ్ల వరకు కొనసాగేలా మార్పులు చేసింది. కానీ బీసీ కులగనణ జరుగుతుండడంతో

మిగతా 2వ పేజీలో...

# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశం



**నీలగిరివార్త - వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను, అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పౌర-సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉంది. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయన్నారు. సన్న, దొడ్డు రకాలను వే-రువేరుగా సేకరించాలని, ధాన్యం విక్రయించిన రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సి.ఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన ఇన్చార్జి మంత్రులు, ఇన్చార్జి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నివేదికను ప్రతిరోజు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలి. సన్నరకం పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గిట్టుబాటుధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉన్న ప్రతి సందర్భంలో ఈ ప్రజా ప్రభుత్వం అన్ని పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేలా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. 'రాష్ట్రంలో 66లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారు. ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తుంది. ఆ ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి' అని హెచ్చరించారు. .ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు పండగను

మిగతా 2వ పేజీలో...



# కేంద్ర విమానయన శాఖ మంత్రిని కలిసిన సీఎం

**వరంగల్‌బ్యూరో- నీలగిరి వార్త :**
కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా తెలంగాణ లో నాలుగు కొత్త విమాశ్రాయాల ఏర్పాటుపై మంత్రి తో చర్చించారు. ముఖ్యం గా వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేసి విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య మంత్రి ని కోరారు. దీనికి మంత్రి వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందని రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతులు, భూ సేకరణ పూర్తి చేస్తే రెండు ఏళ్లలో విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర రామ్మోహన్ నాయుడు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నాగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవలే వరంగల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, ఓఆర్ఆర్, విమానాశ్రయ ఏర్పాటుకు 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దింతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో ఎరుపెక్కిన రోడ్లు

- జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఘటన
- ఎరుపురంగు కలిసిన నీరు
- మ్యాన్ హెూల్లలో ఉబికివచ్చిన ఉదంతం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
హైదరాబాద్ రోడ్లు సోమవారం రాత్రి ఉన్నట్టుండి ఎరుపెక్కాయి. ఎరుపు రంగు కలిసిన నీరు పోటెత్తింది. చిక్కటి రక్తంలా కనిపిస్తోన్న మురుగు నీరు రోడ్లపై పార-ుతోండటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. దీనికి సంబంధించిన కొన్ని వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.
హైదరాబాద్ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఈ ఘటన సంభవించింది. సుభాష్ నగర్, వెంకటాద్రినగర్ వంటి కొన్ని కాలనీల్లో రాత్రి ఒక్కసారిగా ఈ ఎరుపురంగు కలిసిన మురుగునీరు మ్యాన్‌హెూల్ల నుంచిఉ బికివచ్చింది.భరించలేనంత దుర్వాసనను వెలువడింది. ఘాటైన రసాయనాలు కలిసిన దుర్గంధం ఆ ప్రాంతంలో వ్యాప్తి చెందింది. దీనివల్ల స్థానికులు



ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్నారు. వయోధిక వృద్ధులు ఊపిరి పీల్చుకోవడంలో సతమతపడ్డారు. దగ్గడం, కళ్లు ఎరుపెక్కడం వంటి పరిణామాలను చవి చూడాల్సొచ్చింది. ఈ మార్గంలో ప్రయాణించడానికి వాహనదారులు వెనుకాడారంటే వారిలో నెలకొన్న ఆందోళన ఏ స్థాయిలో ఉందో? అర్థం చేసుకోవచ్చు. దీనిపై స్థానిక మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉండే కొన్ని గోడౌన్లల్లో పెద్దఎత్తున కెమికల్స్‌ను నిల్వ చేస్తోండటం, అక్కడి చిన్న తరహా యూనిట్లల్లో రసాయనిక వ్యర్థాలను డ్రైనేజీలోకి వదులుతోండటం వల్ల ఈ పరిస్థితి తలెత్తినట్లు గుర్తించారు. జీడిమెట్ల, బాలానగర్ వంటి పారిశ్రామికవాడల్లో వందల సంఖ్యలో భారీ, చిన్న తరహా పరిశ్రమలు దశాబ్దాల కాలం నుంచీ కొనసాగుతూ వస్తోన్న విషయం తెలిసిందే. వాటిల్లో చాలావరకు ఫార్మాసూటికల్స్ రంగానికి సంబందించినవే. ఫలితంగా రసాయనిక పదార్థల వినియోగం అధికంగా ఉంటోంది. నగరం వ్యాప్తి చెందడం తరువాత వాటి చుట్టూ జనావాసాలు ఏర్పడ్డాయి.
కాలనీలు వెలిశాయి. కొన్ని చిన్న తరహా పరిశ్రమల నుంచి వెలువడే రసాయనిక వ్యర్థాలను స్థానికంగా డ్రై-నేజీలో వదులుతున్నారనే ఫిర్యాదులు చాలాకాలం నుంచీ ఉన్నాయి. అలాగే జనావాసాల మధ్య గల గోడౌన్లల్లో ఈ కెమికల్స్ నిల్వలను ఉంచడం వల్లా ఇలాంటి పరిస్థితులు తరచూ సంభవిస్తుంటాయని స్థానిక కాలనీలవాసులు తెలియజేశారు.



# తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం : ప్రజలు..

**పాపం గుత్తెందారులు అంటున్న అధికారులు**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీలో ప్రారంభమైన రోడ్డు నిర్మాణంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని అర్బన్ హెల్త్ కేంద్రం మీదిగా దీపక్ నగర్, శ్రీపతి నగర్, యూపీఎస్ పాఠశాల వరకు 78 లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. యూపీఎస్ పాఠశాల నుండి సుమారు 300 మీటర్ల మేరకు 40 ఎం.ఎం కంకర వేసి వదిలివేయటంతో శ్రీపతి నగర్, దీపక్ నగర్ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బస్తి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా పేరుక జగన్, చొప్పదండీ స్వామిలు మాట్లాడుతూ అధికారుల అండదండలతో గుత్తెందారుల ఇష్టానుసారంగా పేరుకే రోడ్డు నిర్మాణం చేసి ఎక్కడ పనులు అక్కడే నిలిపివేశారని రోడ్డు బేస్ భాగంలో వేసిన 40ఎంఎం కంకర పై వాటర్ క్యూరింగ్ సైతం సరిగా చేయడం లేదని రోడ్డు ఉంటుందా అంటూ మండిపడుతున్నారు. రోడ్డు నిర్మాణం కోసం నాలుగు రోజుల క్రితం ఇతర ముఖ్య మార్గాలలో కంకర, ఇసుక వేసి కనీసం నడవకుండా చేసి నాలుగు రోజులు గడుస్తున్నా పట్టించుకునే వారు లేరన్నారు.

**పాపం గుత్తెందారులు అంటున్న మున్సిపాలిటీ..**
చెన్నూరు శ్యాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపనలు చేసి ప్రారంభించిన రోడ్డులు, డ్రైన్ పనులను ఎక్కువ మైనెస్ టెండర్లు వేసి ధకించుకున్నారు గుత్తెందారులు. వారిలో కొందరు తమ రాజకీయ పలుకుబడిని మరికొందరు ఎమ్మెల్యేతో ఉన్న పరిచయం పేరుతో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం పనులు శరవేగంగా చేయడం జరుగుతుంది. ఇసుకలో నాణ్యత లేకపోవడం, తక్కువ మోతాదులో సిమెంట్ వాడటం, నిర్మాణంలో మట్టి పనులు పూర్తికాక ముందే మట్టి పై సిమెంట్ వేస్తూ పనులు చేయడం కనిపిస్తుంది. పరివేక్షణ చేయాల్సిన అధికారుల స్థానంలో కార్యాలయంలోని సామాన్య నిరుపేద తాత్కాలిక ఉద్యోగులను నామమాత్రంగా పెట్టి పనులు చేయడం జరుగుతుంది. ఇది ఏమిటి అంటూ పట్టణ మున్సిపల్ అధికారులను వివరణ కోరగా మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్ అధికారి మాట్లాడుతూ పాపం గుత్తాదారులకు గోదావరి ఇసుక దొరకడం లేదని అందుకని నాణ్యత లేని అక్రమ మార్గంలోని వాగులోని మట్టి ఇసుకను వాడుతున్నారని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. నాణ్యతకు సంబంధించి, అలాగే పరివేక్షణ గురించి మారు మాట్లాడకపోవడం పైగా గుత్తెందారులు పనులు చేయనంటే ఏమి చేయగలం అంటూ బాధ్యత గల అధికారులు బహిరంగంగా మాట్లాడటం జరుగుతుంది.

**పట్టించుకోని అటవీశాఖ శాఖ అధికారులు.**
మున్సిపాలిటీలో జరుగుతున్న కోట్ల రూపాయల పనుల్లో వాడుతున్నది మండలంలోని వాగులు, అటవీ ప్రాంతంలోని ఇసుక మాత్రమే అనేదే తేటతెల్లం. విధులు సక్రమంగా నిర్వహిస్తున్నామని చెపుతున్న అటవీశాఖ అధికారులకు ప్రభుత్వానికి మేలు చేయాల్సిన రాయితీతో కూడిన గోదావరి ఇసుక స్థానంలో వందలాది ట్రక్టర్ లతో అటవీ భూములలోని ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ముఠాలు కనిపించకపోవడం కొసమెరుపు.

# పల్లెల్లో స్థానిక ఎన్నికల సందడి!

**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ లోగా కూడా గణన సర్వే ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో వీటి ఆధారంగానే రిజర్వేషన్లు ఖరారు చేసి పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో పంచాయతీ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు మరో నాలుగు నెలల పాటు ఆగక తప్పదు అంటున్నారు.
విలీన గ్రామాల ఎన్నికల పై ఉత్కంఠ
తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పట్టణ పరిసర ప్రాంతాల్లోని చుట్టుపక్కల గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసింది. దీంతో మున్సిపాలిటీలో విలీన గ్రామాల పరిస్థితి పై సం-ర్వత్రా జోరుగా చర్చ సాగుతోంది. ఆదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల ఆసిఫాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలుగా గుర్తించి ప్రభుత్వం విలీన గ్రామాలకు ఆమోదం తెలిపింది. అయితే మునిసిపాలిటీలో విలీనం అయ్యే గ్రామాలకు ఎన్నికలు నిర్వహిస్తారా? లేక మున్సిపల్ ఎన్నికలతో పాటే అక్కడ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. దీనిపై ప్రభుత్వం కూడా విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉండడంతో ఈ గ్రామాల్లోని ఎన్నికల నిర్వహణ ఉత్కంఠగా మారింది. మరోవైపు తమ గ్రామాలలోని ఎన్నికలపై ఆశావాహులు ఆతృతగా ఎదురు చూస్తుండగా, తాము పంచాయతీ పరిధిలో ఉంటామా? లేక మున్సిపాలిటీ పరిధిలో ఉంటామా అనేది సందిగ్ధం నెలకొంది.
స్థానిక పోరుకు సర్వం సంసిద్ధం.
ఆదుల బుదుమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు దశల్లో సర్పంచ్ మూడు స్థానాల ఎన్నికలకు ప్రభుత్వం అంత సిద్ధం చేసింది. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాలో 473 గ్రామపంచాయతీలు, 3850 వాడు స్థానాలు,17 జడ్పీటీసీ, ఎంపీపీలు158, ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఇంతకుముందు ఈ పదవుల్లో కొనసాగిన వారు పదవీ విరమణ పొంది నెలలు గడుస్తున్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో 318 గ్రామపంచాయతీలు, 2740 వార్డులు, 16 జెడ్పీటీసీలు, 130 ఎంపీటీసీ స్థానాలకు, అదేవిధంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 340 గ్రామపంచా యతీలు ఉండగా, 2880 వార్డు స్థానాలు, 17 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీ స్థానా లకు, నిర్మల్ జిల్లాలో 403 గ్రామపంచా యతీలు, 3343 వాడు స్థానాలు,18 జెడ్పీటీసీలు,156 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే పల్లెలో ఎన్నికల సందడి వేడెక్కనుంది. ఆశావాహులు టికెట్లు సాధించేలా ఎవరికి వారే ప్రయత్నం చేస-ున్నారు. బ్యాలెట్ బాక్సులు, ఓటర్ జాబితా ఇప్పటికే అధికారులు సిద్ధం చేసి ఉంచారు.

# ప్రభుత్వ హాస్టల్‌లో దారుణం

- బాలికల సంరక్షణ ప్రశ్నార్థకం?
- కనకవర్షం కురుస్తుందని విద్యార్థినితో నగ్న పూజకు యత్నం!
- పేదరికం ఆసరాగా చేసుకుని వంట మనిషి వడిగట్టిన దారుణం
- మూడనమ్మకాల ముసుగులో ఈ సంఘటనతో స్థానికంగా తీవ్రకలకలం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రభుత్వహాస్టల్ లోచదువుకుంటున్న బాలికల సంరక్షణ ప్రశ్నార్థంగా మారిందనడానికి ఈ సంఘటన ఓ ఉదాహరణ.హాస్టల్ లోని బాలికకు మాయమాటలు చెప్పి నగ్న పూజలు చేసేందుకు అదే హాస్టల్ లోని వంట మనిషి యత్నించింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. మూడనమ్మకాల ముసుగులో బాలికల హాస్టల్ వసతి గృహంలో దారుణానికి ఒడిగట్టారు. కనక వర్షం కురు-స్తుందని, డబ్బు కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతుందని ఏకంగా విద్యార్థినితో నగ్న పూజలకు ఒడిగట్టారు. హాస్టల్‌లో వంట పని చేసే వంట మనిషి ఈ దారుణానికి పాల్పడటం ఇంకా విడ్డూరం. ఈ దారుణ ఘటన తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బాలికల వసతి గృహంలో సోమవారం



రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో పొరుగు జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని, తన సోదరితో కలిసి ఉంటుంది. బాలిక తల్లిదండ్రులు పేదవారు కావడంతో ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ అక్కచెల్లెళ్ళు చదువుకుంటున్నారు. వారి పేదరికాన్నిఆసరాగా చేసుకున్న హాస్టల్‌లో పనిచేసే ఓ వంట మనిషి దారుణానికి ఒడిగట్టింది. ఆ ఇద్దరు బాలికలను చేరదీసినట్టుగా నటిస్తూ పెద్ద కుట్రకు తెరదించింది. వారిలో పెద్దమ్మాయికి మాయమాటలు చెప్పి నగ్న పూజలు చేస్తే కనకవర్షం కురుస్తుందని నమ్మించింది. ఆ డబ్బుతో మీ కుటుంబం అంతా సంతోషంగా ఉండవచ్చని నమ్మ బలికింది. వంట మనిషి మాయ మాటలు నమ్మిన బాలిక ఆమె చెప్పినట్లు చేయడానికి అంగీకరించింది ఈ క్రమంలో వారం క్రితం వంట మనిషి ఉండే గదికి ఓ వ్యక్తిని తీసుకువచ్చింది.అక్కడకి బాలికను పిలిపించి అతని ముందర నగ్నంగా ఉండాలని చెప్పింది. అప్పుడు అతడు ప్రత్యేక పూజలు చేస్తాడని, అప్పుడు డబ్బు బంగారం రాశులు కురుస్తాయని చెప్పింది. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన ఆ విద్యార్థిని భయంతో అక్కడి నుంచి పారిపోయింది. మంథని పట్టణంలో ఉన్న తమ బంధువుల ఇంటికి వెళ్లి 4 రోజులుగాఅక్కడే తలదాచుకుంది అనంతరం అసలు విషయం బాలిక తల్లిదండ్రులకు విషయం తెలియడం తో స్థానికంగా కలకలం రేగింది. బాలిక తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, బంధువులు హాస్టల్ వద్దకు చేరుకుని సదరు వంట మనిషిని నిలదీశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతా వరణం నెలకొంది. సమాచారం అందుకున్న సీఐ రాజు, ఎస్ఐ రమేశ్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సర్దుమనిగేలా చర్యలు చేపట్టారు. బాలికను ప్రలోభ పెట్టిన మహిళను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు చేయడంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేసినట్టు మంథని ఎస్ఐ తెలిపారు. దర్యాప్తు అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# కంపు చేస్తున్న ఫార్మా కంపెనీలు!

**మొదటిపేజీ తరువాయి..**
అధికారికి పెద్ద ఎత్తున ప్రయోజనాలు పొందినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

**నల్లగొండ పర్యావరణ ఇంజనీరుపై ఫిర్యాదు**
కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీరు నల్లగొండ అధికారి ఏకపక్షంగా దివీస్ ల్యాబ్స్ పరిశ్రమకు అనుకూలంగా నివేదిక ఇవ్వడంతో జాతీయహరిత ట్రిబ్యునల్లో కేసువేసిన చప్పిడి లింగారెడ్డి కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, యదాద్రి జిల్లా కలెక్టర్కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదులో నల్లగొండ జిల్లా కాలు ష్య నియంత్రణ మండలి అధికారి అవినీతిపై అక్రమాలపై విచా రణ చేపట్టి వెంటనే ఐదిలిచేయాలని కోర-ుతూ **కంప్లైంట్ చేశారు.**

**పర్యావరణ ఇంజనీరు అక్రమాలపై విచారించండి..**
నల్లగొండ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి వచ్చినప్పటి నుండి పరిశ్రమ యాజమాన్యాలతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పరిశ్రమలపై వచ్చిన ఫిర్యాదులపై కనీసం విచారించకుండా చర్యలు చేపట్టకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదీలా ఉండగా కాలుష్య నియంత్రణ మండలి అధికారి వచ్చినప్పటి నుండి నిబంధనల ప్రకారం పరిశ్రమలను సందర్శించాల్సి ఉండగా చూసి చూడనట్లు వదిలివేస్తున్నారు. తద్వారా పూర్తిగా నియంత్రణ లోపించడంతో కొన్ని ఫార్మా పరిశ్రమల నుండి పారిశ్రామిక వ్యర్థాలను అడ్డదారిలో తరలిస్తున్నారని తెలుస్తోంది. ఇంతలా వ్యవహరిస్తున్న ఇంజనీర్ పై కంప్లైంట్ చేస్తే ఎవరికీ పట్టడం లేదు.

**అందుబాటులో లేకున్నా.. నెలకు లక్ష ఖర్చు :**
నల్లగొండ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి స్థానికంగా కార్యాలయానికి పది కిలోమీటర్ల పరిధిలో తప్పని సరిగా నివాసం ఉండాలి. చివరికి జిల్లా కలెక్టర్ అయిన స్థానికంగా ఉండాలి. కానీ పర్యావరణ ఇంజనీరు నిత్యం నల్లగొండ నుండి హైద్రాబాద్ కు వచ్చి వెళ్తున్నారని అందుకు సుమారు లక్ష రూపాయల వరకు అదనపు ఖర్చు అయ్యే అవ కాశాలు ఉన్నాయి. రూపాయలు కాలుష్య నియంత్రణ మండలి బోర్డు భరిస్తుందా లేదా అధికారి స్వంతంగా పెట్టుకుంటున్నాడా... ఉన్నతాధికారులు విచారణ జరపాలి. నల్లగొండ పర్యావరణ ఇంజనీరు స్థానికంగా నివాసం ఉంటూ ప్రజలకు నిత్యం అందుబాటులో




ఉండేలా చూడాలని కోరుతున్నారు. బయో మెడికల్ ఆసుపత్రులను కాలుష్య నియంత్రణ మండలి అధికారి రెన్యువల్ చేయకపోవడంతో జిల్లా వైద్యశాఖాధికారి సమస్యలను నల్లగొండ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు సమాచారం.

**న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం :**
నల్లగొండ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారుల తీరుపై కోర్టుకెక్కుతామని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు అవినీతి, అక్రమాలపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలోని గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి..**
జరుపబోతున్నాం. దానిని పురస్కరించుకొని 28, 29, 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో వ్యవసాయ అనుబంధ రంగాల ఎగ్జిబిషన్ ఏర్పాటు, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ, ఆదర్శ రైతులతో రైతు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 30న జరిగే రైతు పండుగను కలెక్టర్లు అందరు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.




# హాస్టళ్లలో మరణమృదంగం?

**మొదటిపేజీ తరువాయి..**
48 మంది ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల మరణం. తల్లితండ్రులకు కడుపుకోత.. ఎవరిదీ పాపం? ప్రత్యేక విద్యాశాఖ మంత్రి, పూర్తి బాధ్యతలతో ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించకుండా రేవంత్ రెడ్డి నిరంకుశ పరిపాలన కొనసాగిస-ున్నాడు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి ఢిల్లీలో బిజీ..కనీస రివ్యూ లేదు. ప్రిన్సిపల్ సెక్రటరీ హైదరాబాద్ లో బిజీ. మొత్తం మీద బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో తమ నిర్లక్ష్యంతో, అసమర్థతతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరనేరానికి పాల్పడుతున్నారు..వీరిద్దరూ ప్రజాకోర్టులో శిక్షార్హులు!



# మందపల్లిలో ప్రజాపాలన విజయోత్సవం

**నర్సంపేట - నీలగిరివార్త :**
నర్సంపేట నియోజకవర్గం నేడు దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య ,అలుగుబెల్లి నర్సిరెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తునామన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు పనులను ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ,ఆర్డీవో,ఇతర ఉన్నతాధికారులు,మండల అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Printec, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdulapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL01957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 27 -11-2024



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మంత్రి అనితను కలిసిన దోర్నాల టిడిపి నాయకులు

**రాష్ట్ర హెూంమంత్రి అనితకు టిడిపి నాయకులు శాలువ లతో, బోక్కేతో ఘనంగా సత్కరించారు.**



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్26.

కార్తీక మాసం చివరి సోమవారము శ్రీశైలం వెళ్లి భ్రమరాంబ మల్లికార్జున స్వామినీ దర్శించు కుని అనంతరము ,శ్రీశైలం నుండి దోర్నాల మీదుగా అమరావతి వెళుతున్న నేపథ్యంలో మంగళవారం దోర్నాలకు వచ్చిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను పెద్ద దోర్నాల మండల టిడిపి కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, టి.ఎన్.టి.యు. సి.ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి హెూంమంత్రి అనిత కు స్వాగతం పలికారు. మర్యాదపూర్వకముగా కలిసి హెూం మంత్రి అనితకు శాలువాలతో బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ సెల్ నాయకులు దర్శనం. చంటి..దానం, తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు. షేక్. సమ్మద్ బాషా, టిడిపి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అవధూత కాశి నాయన ఆశ్రమంలో నిత్య అన్నదాన కార్యక్రమం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలం, వై. చెర్లోపల్లి గ్రామం, మోట్ల మల్లికార్జునపురం నందు వెలసిన అవధూత కాశి నాయన ఆశ్రమం నందు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శ్రీశైలంవెళ్లే భక్తులకు, ప్రజలకు, కర్నూల్ గుంటూరు వెళ్లే ప్రయాణి కులకు, శివ స్వాములు,అయ్యప్ప స్వాములు ,భవాని స్వాములు, అందరూ అన్నదాన కార్యక్ర మాన్ని సద్వియోగం చేసుకోవాలని అవధూత కాశి నాయన సేవా సంఘం వారు కోరారు. నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారూ. ప్రతి ఒక్కరూ ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవధూత కాశి నాయన ఆశీస్సులు పొందాలని, అవధూత కాశి నాయనసేవా సంఘం,అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ మెంబర్లు తదితరులు కోరారు.

## డెంగ్యూ కేసును విచారిస్తున్న డాక్టర్ సాయి ప్రశాంతి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 26.

పెద్ద దోర్నాల మండలం, చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని, అయిన ముక్కుల గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసును డాక్టర్ సాయి ప్రశాంతి మంగళవారము విచారించినారు. డాక్టర్ సాయి ప్రశాంతి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలన్నారు, కాచి చల్లార్చి వడబోసిన నీటిని త్రాగాలన్నారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది కుట్టుతాయని ప్రజలకు వివరించారు. దోమలు కొట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల సబ్ యూనిట్ ఆఫీసర్ సి.హెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల. ఇశ్రాయేలు, చింతల సూపర్వైజర్ కే. సత్యనారాయణ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్. జె.వెంకటేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి, ఏఎన్ఎం సుబ్బాయమ్మ, ఆశలు,వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కటకానిపల్లె, రామచంద్ర కోట గ్రామాలలో పొలం పిలుస్తుంది



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 26.

పెద్దదోర్నాల మండలం, కటకానపల్లె, రామచంద్ర కోట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో సాగుచేసిన మినుము, మిరప, పంటలనుసందర్శించి, మినుము పంటలో సస్య రక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. మిరప పంటలో కొమ్మ ఏ %శీ%డు, తెగుల ను గురించి, తెగులు నివారణకు కాపర్ ఆక్స్ క్లోరైడ్ 3 గ్రామ్స్ లేక ఆజా ఆక్స్ ప్రోబిన్, ఒక ఎం.ఎల్, ఒక లీటర్ నీటి నీకలిపి పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. వ్యవసాయ పథకాలైన ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం, ఈ పంట నమోదు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ. చైతన్య కుమార్,వి.హెచ్. ఎ. శ్వేత, వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులుతదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 26.



పెద్ద దోర్నాల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సమస్త ఆదేశాల మేరకు హ్యాండ్సప్, కంప సన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ ఆధ్వర్యంలో హెచ్ ఐ వి గురించి అనే అవగాహన కార్యక్రమమునకు ప్రాజెక్టు మేనేజర్ విజయ్ కుమార్ అధ్యక్షతన మంగళ వారం జరిగింది. ప్రాజెక్టు మేనేజర్ విజయ కుమారి మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు రకాలుగా యాపిస్తుంది అన్నారు, సురక్షితంగా కానీ, లైంగిక సంబంధాల వలన, కలుషితమైనసూదులు, సిరంజిల ద్వారా కలుషితమైన రక్త మాడిపోయి ద్వారా హెచ్ఐవి సోకుతుందని తెలియజేశారు. హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు సంక్రమిస్తుందని అన్నారు. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. 2017 యాక్టు మందుల గురించి, క్షయ వ్యాధి గురించి తెలియజేశారు. ఈ వ్యాధి అంటువ్యాధి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సొంటి నారాయణరెడ్డి, సహాయ ఉపాధ్యాయులు హెచ్ ఓ సి సిబ్బంది, ఓ ఆర్ డబ్ల్యు రేణుక దేవి, రాణి భవాని పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

**దేశాన్ని ప్రేమించు .. రాజ్యాంగాన్ని గౌరవించు మతమేదైనా భారతీయుడిగా జీవించు...**

## నేడు 75వ రాజ్యాంగ దినోత్సవం

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (26 నవంబర్)

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మిగనూర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏపీ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు ఇన్చార్జి జయరాజ్ మాదిగ, ఎమ్మిగనూరు నియోజవర్గ అధ్యక్షుడు నాగేష్ మాదిగ ఏపీఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల పోగులనేపాల్ మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. భారత రాజ్యాంగం ప్రజలకు అవగాహన కల్పించడం, రాజ్యాంగం, అంబేద్కర్ ఆలోచనలు, భావనల ప్రాముఖ్యతను వ్యాప్తి చేసే లక్ష్యంతో ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపు కుంటారు. రాజ్యాంగ దినోత్సవాన్ని మొదటిసారిగా ఎప్పుడు జరుపుకున్నారు. ఈ రోజును జరుపుకోవడానికి కారణం ఏమిటి. భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం ఏమిటి. పూర్తి వివరాలు తెలుసుకుందాం. ప్రజాస్వామ్య దేశం కోసం. దేశం



లోని పౌరుల హక్కులు, విధులను రాజ్యాంగం నిర్ణయిస్తుంది. ఇది ప్రభుత్వంలోని వివిధ హక్కులు, విధులను కూడా నిర్వచిస్తుంది. రాజ్యాంగం అనేది ఏ దేశంలోనైనా పాలనా వ్యవస్థ, రాష్ట్రాన్ని అమలు చేయడానికి రూపొందించిన పత్రం. రాజ్యాంగం ఆవశ్యకతను గ్రహించి భారతదేశం కూడా స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగాన్ని ఆమోదించింది.

రాజ్యాంగాన్ని రూపొందిం చడానికి, అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, వారి నుండి మంచి నియమాలు, చట్టాలను సంగ్రహించి భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. భారత రాజ్యాంగం గురించి ప్రజల కు అవగాహన కల్పించడం, రాజ్యాంగం, అంబేద్కర్ ఆలోచనలు, భావనల ప్రాముఖ్యతను వ్యాప్తి చేసే లక్ష్యంతో ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపు కోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ మాదిగ, సురేష్ మాదిగ, భాస్కర్ మాదిగ, జాన్ మాదిగ, రంగన్న మాదిగ జేమ్స్ మాదిగ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (26 నవంబర్)

బీసీ రామచంద్ర ఘనమైన సన్మాన కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్లెల గ్రూప్ అధినేత డా"మల్లెల ఆల్ఫ్రెట్ రాజ్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య బీసీ బతకన్న కమళే గణేష్ పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసన్న పూలే అంబేద్కర్ ఐడియాలజీ ఏసీ దేవదానం మాల మహానాడు నాయకులు నరసప్ప అడ్వకేట్ ఎద్దుల చెన్నయ్య పాంప్లెట్ రిలీజ్ చేయడం జరిగింది . మన్యవర్ కాన్షీరామ్ 1984 ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బహుజన సమాజ్ పార్టీని స్థాపించారు మహనీయుల సిద్ధాంతాన్ని భారత దేశవ్యాప్తంగా మాన్యవర్ కాన్సిరాం బహుజన రాజ్యాధికారం కోసం బయలుదేరింది బీసీ రామచంద్ర సిపిఎంఎల్ పార్టీలో పనిచేసిన తర్వాత మారోజు వీరన్న తో కలిసి మహనీయుల సిద్ధాంతాన్ని ముందుకు నడిపించారు. బాబాసాహెబ్ భీమ్ రావ్ డా" అంబేద్కర్ని బీసీ రామచంద్ర 1987,1988 సం"లో ఎమ్మార్వో ఆఫీస్ ఆవర ణంలో మొట్ట మొదటిసారి డా" అంబేద్కర్ జయంతి సభ ఏర్పా టు చేయడమైనది బీసీ రామచంద్ర నిరంతరం ప్రజల కోసం పోరాడుతూ జనచైతన్యం స్పిన్నింగ్ మిల్లు %ఔజా% కార్మికుల హక్కుల కోసం ఉద్యమించారు నేటికి తన వయసు 68 సంవత్సరాల అయినప్పటికీ ఆరోగ్య రీత్యా సహకరించకపోయిన అనేక సామాజిక సేవ కార్యక్రమంలో పాల్గొంటూ మహనీయుల పాటలను అలరిస్తున్నారు కావున ప్రజా సంఘాలు బహుజన సంఘాలు పూలే అంబేద్కర్ సంఘాలు విద్యార్థి సంఘాలు స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బీసీ రామచంద్ర ఘనంగా సన్మానించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త. నవంబర్ 26.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా మంగళవారం నిర్వహించారు.భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగావైద్యాధికారి, డాక్టర్, వైద్య సంజీవ్ మాట్లాడుతూ దేశ పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే లా ఎందరో మేధావులు సారథ్యంలో రూపొందిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిందని అన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నామన్నారు. మన చట్టాలు, హక్కులు పట్ల అవగాహన పెంపొందించుకోవాలనిఅన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఉండి మన దేశానికి



రాజ్యాన్ని అందించాలన్నారు.రాజ్యాంగం అంటే కేవలం రాత పద్ధతి కాదని, ఒక జాతి జీవన విధాన మనీ, దేశమంతటికి నిరంతర చైతన్య స్ఫూర్తి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. జనం కోసం జీవిస్తే, జనం హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞానాన్ని, మేధస్సును, గుర్తించాయన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడుగా అభివందించారు. స్వేచ్ఛ మానవత్వం జీవించే హక్కు కోసం నిరంతరం కృషి చేశారని డాక్టర్ వైద్య సంజీవ్ అన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు,ఓటు హక్కు,కార్మిక చట్టాలు,కార్మికుల హక్కులు,ప్రజల కోసం పొందుపరిచారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం ద్వారా పునాది వేశారని, భారత తొలి న్యాయ శాఖ మంత్రిగా పని చేశారని,చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసిన, నవ సమాజాన్ని నిర్మిద్దాం అంటూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వైద్య సంజీవ్, స్టాఫ్ నర్స్ భాగ్య, సిస్టర్ సునీత, సిస్టర్ శ%శీ%మిమ్, సిస్టర్ రికార్డర్, అసిస్టెంట్ శ్రావణ్, ఆరోగ్య మిత్రలు చె%శీ%బయ్య, మందగిరి. చంద్రశేఖర్,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 75వ "భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించిన వైసిపి పార్టీ శ్రేణులుః

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (26 నవంబర్)

ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణం నందు 75వ "భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డా" బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వీరశైవ లింగయత్ విభాగ రాష్ట్ర అధ్యక్షులు వై రుద్ర గౌడ్ ,మున్సిపల్ చైర్మన్ డా" రఘు కౌన్సిలర్ నాగేషప్ప గారు,పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్ ,రాష్ట్ర మాజీ శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచని వెంకటేష్ మాట్లాడుతూ సాధించిన స్వతంత్ర ఫలితాలు ప్రతి ఒక్కరుకు అందించే విధంగా అన్ని వర్గాలకు సామాజిక ఆర్థిక



రాజకీయాలు అసమానతలు లేని విధంగా అభివృద్ధి చెందే దేశంగా ఆనాడు బాబా అంబేద్కర్ కమిటీలో అనేక మంది మేధావులు అనుభవంతో రూపొందించిన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించిన దినంగా ఈరోజు దేశంలో పాటిస్తున్నాము.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సహా రాజ్యాంగాన్ని రూపొందించిన మన దార్శనిక నాయకులు సమానత్వం వైపు నడిపించారు అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు/ఇంచార్జులు డిష్ కేశవరెడ్డి,శివప్రసాద్,సుధాకర్, షాబుద్దీన్, నాగేంద్ర, సోమేష్, మాధవ స్వామి,యు కె రమేష్,కుమార్,సయ్యద్ ఫయాజ్, సయ్యద్ చాంద్, వడ్డే వీరేష్,పి రఘునాథ్ రెడ్డి, పామయ్య, నరసింహులు, ప్రభాకర్,నాసిర్,జేరుబండి రఘువీరా,నభి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

**సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (26 నవంబర్)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం .సత్యన్న పిలుపునిచ్చారు. మంగళవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక ,కర్షక ప్రజాసంఘాలు పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలో వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, పేద ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. కార్పొరేట్ దిగ్గజాలైన ఆదాని సంస్థకు విద్యుత్ ఒప్పందాలను అప్పజెప్పడంతో అదాని విద్యుత్ కుంభకోణం చీకటి వ్యవహారం నేడు బయటపడిందని తెలిపారు.తక్షణమే అదానీపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను పెంచి సామ్రాజవాద శక్తులకు ఊడిగం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ,స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని డిమాండ్





చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న హక్కలను కాలరాస్తూ ,నాలుగు లేబర్ కోడ్లను విధించడం సరికాదని, తక్షణమే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మానుకొని ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడం సరికాదని, తక్షణమే రాష్ట్రంలో నిరుద్యోగ భృతి అమలు చేసి, నిరుద్యోగులకు ఉపాధి హామీ అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు బాలరాజు,బాబు,ఎల్లప్ప, ఉరుకుందప్ప, నరసింహులు, విజయ్, ఈరన్న, పంపాపతి, సురురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 26.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని శ్రీశైలం బస్టాండ్ లో పెద్ద దోర్నాల ఎస్ ఐ.వి. మహేష్. వాహనాలు తనిఖీ మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ.వి.మహేష్. మాట్లాడుతూ ఆధారిత ధ్రువపత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుము విధించామన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మైనర్ బాలుడు, ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేసి, మైనర్ బాలుడుకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులను హెచ్చరించారు. ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాహన చోదకులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. హెల్మెంట్ తప్పకుండా ధరించాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

**ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించం**

**ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు, ప్రభుత్వ హాస్పిటల్లలో రోగులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 26:**
మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి గ్రామంలోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్ మరియు కేజీవీబీ పాఠశాలలో వంటగదిని, వంటలను వండే వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి,రైతులకు సత్వరమే వారి అకౌ%శీ%ట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశించారు. ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించ మన్నారు. ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిల్లర్లు సహకరించాలన్నారు. పౌష్టిక ఆహారాన్ని అందించాలి. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడా లన్నారు. వంట గది,వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని,కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి**
74వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు దళిత సంఘాలు కుల సంఘాలు. బహుజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహణ. ఎల్కతుర్తి మండల కేంద్రంలోభారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలతో పుష్పాలతో మహోత్సవాలు జరిపినారు ఎల్కతుర్తి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య. మాజి ఎల్కతుర్తికాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్. బీఎస్పీ మండల అధ్యక్షులు జూపాక శ్రీను. నేతకాని కుల సంఘం మండల అధ్యక్షులు గొలిపెల్లి రవి. మాజీ జిపి వార్డు సభ్యులు గొడిశాల వినయ్ గౌడ్. గొల్ల కురుమ కుల సంఘం పెద్దలు నరిగ రాజయ్య గడ్డం ఇస్తారు గడ్డం ఐలయ్య నాయి బ్రాహ్మణ కుల సంఘం పెద్దలు మురారి వేణు విశ్వబ్రాహ్మణ కుల సంఘం పెద్దలు కందుకూరి రాజు నాయకులు. ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు వేముల కృష్ణకర్. పాలడుగుల శ్యామ్. యూత్ నాయకులు అంబాల కిరణ్. అంబాల రాజయ్య. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్..

## భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా

**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
భారత రాజ్యాంగ సభ, భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా చెల్లాపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామ పెద్దలు. పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వందరోజుల పని పూర్తి చేసుకున్న కొండ అంజి నీ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ గ్రామ కార్యదర్శి గౌరవ శ్రీమతి రమాదేవి మేడం, ఉపాధ్యాయులు , శ్రీ శ్రీనివాస్ సార్, గ్రామ పెద్దలు గౌరవ శ్రీమఠ్రెడ్డిపల్లి పెద్ద రాములు,కొండ అంజి, మామిళ్ల అంజయ్య, మామిళ్ళ ఆంజనేయులు, బాలయ్య, దాన గళ్ళ శీను, లింగంపల్లి శివ, విద్యార్థి విద్యార్థినీలు పాల్గొనడం జరిగింది.

# ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం రక్ష

**అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన అంబేద్కర్ సంఘం నాయకులు,మేధావులు**

**ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ :**
హనుమకొండ జిల్లా భీమదేరుపల్లి మండలం మంగళవారం రోజున సమావేశంలో ప్రజాస్వామ్యానికి డాక్టర్ బాబాసాహెబ్ రచించిన భారత రాజ్యాంగం రక్ష అని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నవంబర్ 26 మంగళవారం నాటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భీమదేవరపల్లి మండల కేంద్రమైన ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,అంబేద్కర్ సంఘం నాయకులు,అంబేద్కర్ వాదులు, మేధావులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పునాది,రక్ష అన్నారు. భారత దేశ ప్రజల, సంక్షేమం కోసం, దేశ భవిష్యత్తు కోసం,ప్రపంచ ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలన్నింటిని క్షుణ్ణంగా చదివి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఈ రాజ్యాంగం1949 నవంబర్ 26 న ఆమోదం పొందిందన్నారు. ఆ రోజు నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నమన్నారు. భారతదేశంలో విభిన్న మతాలు, విభిన్న సంస్కృతుల ఐక్యతను పెంపొందిస్తూ ఎలాంటి వివక్షకు తావు లేకుండా ప్రతీ పౌరుడికి అన్ని రంగాల్లో స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు, సామాజిక న్యాయం, కల్పించబడుతున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమే అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, మాజీ జెడ్పిసి వంగ రవీందర్ జిల్లా అధికార ప్రతినిధి తూముల సదానందం,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శులు కండె సుధాకర్,తోందూరి ఎల్లన్న బహుజన్,వంగర మాజీ సర్పంచ్ కండెరమేష్,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్,హుస్నాబాద్ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు రేనుకుంట్ల బిక్షపతి,మాడుగుల అశోక్,మాజీ సర్పంచ్ కొమురయ్య, సీనియర్ నాయకులు చెప్యాల ప్రభాకర్, దేగల సారయ్య,మేకల చేరాలు ఊసకోయిల ప్రకాష్, గజ్జెల రమేష్,కొలుగూరి రాజు, కండె సంజీవ్,చక్రపాణి, మాడి శెట్టి కుమార్ స్వామి, మాణిక్య పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి ఐలయ్య, ఆశీర్వాదం, జగన్,అరవింద్, చిన్న కొమురయ్య ఉప్పుల కుమార్ స్వామి,బొల్లంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు

**జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్**



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 26:**
మెదక్ పట్టణంలో మంగళ వారం రోజు నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ గౌరవ దివస్ ను బిజెపి మెదక్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అదేవిధంగా రాజ్యాంగం యొక్క పుస్తకాన్ని పూలమాలతో అలంకరించి భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని స్మరిస్తూ వారిని ఆశయాలను కొనసాగించాలని అదేవిధంగా ప్రపంచంలోనే అతిపెద్ద అతి గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం నవంబర్ 26న రాజ్యాంగం అమలులోకి వచ్చినటువంటి విషయాలను అదే విధంగా ప్రతి వ్యక్తికి సమాన హక్కులను కల్పించినటువంటి అంబేద్కర్‌ని కొనేయడం జరిగింది మరియు రాజ్యాంగంలోని ప్రియాంబుల్ ను చదివి ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి సీనియర్ నాయకులు వరుగంటి రామ్మోహన్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే రెడ్డి మోర్చాల అధ్యక్షులు సత్యనారాయణ గడ్డం కాశీనాథ్,సతీష్,యాదగిరి, సీనియర్ నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,మండలాల అధ్యక్షులు, మెదక్ పట్టణ నాయిని ప్రసాద్, రాకేష్, నాగేష్, రవి, సీనియర్ నాయకులు సుదర్శన్,శివ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న చూపు చూస్తున్న అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు

**అంబేద్కర్ సంఘం మండల గ్రామ శాఖ అధ్యక్షుడు అంబాల సుమన్**



**ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి**
మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల సుమన్ మాట్లాడుతూ ప్రపం చంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం గల దేశం భారతదేశం దేశాన్ని ఒకేతాటిపై నడిపించే రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో395 సూత్రాలు 9 పట్టికలలో ప్రపంచంలోనే అత్యంత రూపుదిద్దుకున్నది భారత రాజ్యాంగమని అన్నారు.. భారత రాజ్యాంగం రూపు దిద్దుకున్న దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించబోతున్నటువంటి సభకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర మరియు జిల్లా నాయకులు మండల కేంద్రం నుండి ప్రారంభం కాబోయే సభకు గ్రామ శాఖ అధ్యక్షునిగా ఏ టువంటి ఆహ్వానం లేకుండా నిర్వహించడం చాలా బాధాకరమైన విషయమైనప్పటికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆలోచన విధానాలను సిద్ధాంతాలను గ్రామ గ్రామాన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు భారత రాజ్యాంగం యొక్క విలువలను తెలియజేస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ యొక్క విగ్రహం నెలకొల్పడం లో ఎంతో కృషి చేసినప్పటికీ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు కనీస సమాచారం లేకుండా మండల గ్రామ శాఖ ఆధ్వర్యంలో సభ పెట్టడం కష్టపడ్డ వ్యక్తులకు గుర్తింపు లేకుండా చేయడం వల్ల విజ్ఞప్తికే వదిలేస్తున్నాను అన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘంలో కష్టపడ్డా కార్యకర్తలను మానసికంగా ఇబ్బందులు పెడుతూ సంఘం యొక్క కార్యక్రమాలకు దూరంగా పెడుతూ చివరికి కష్టపడ్డవారి యొక్క పేరును లేకుండా చేస్తున్నారని సంఘంలో కష్టపడే యొక్క కార్యకర్తలకు గుర్తింపు లేకుంటే ఎన్ని సభలు సమావేశాలు ప్రసంగాలు చెప్పినప్పటికీ ప్రయోజనం లేదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ అంబేద్కర్ సంఘంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలతో సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్నటువంటి కార్యకర్తను గుర్తించి తగిన గౌరవం ఇవ్వాలని ఇలాంటి విషయాలు మరోసారి పునరావృత్తం కాకుండా ఉండాలని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు..

## పౌరులందరికీ జాతీయ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్.**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్ జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో డి ఆర్. బి ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. పోలీస్, డి పి ఓ సిబ్బంది తో బాధ్యతగల భారత పౌరులుగా చట్టాన్ని గౌరవిద్దాం. ప్రాథమిక హక్కుల్ని పొందుదాం. ప్రాథమిక బాధ్యతల్ని నిర్వర్తిద్దాం. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ బాధ్యతగా నడుచుకుందాం అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని,రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్థంభంగా నిలవడమే కాక ప్రపంచ దేశాలకు మన దేశం ఆదర్శంగా నిలవడంలో భారత రాజ్యాంగం ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ యు. రవీందర్ రెడ్డి , ఏ ఓ జోతిర్మనీ , ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్ , ఎస్ బి ఇన్స్పెక్టర్. డి వి పి రాజు , ఆర్ ఐ లు అంజాత్ పాషా, డేవిడ్ , ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## నార్సింగ్ సభ్యుల ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల

**ఏవో యాదగిరి చేతుల మీదుగా చెరువులో చేపల విడుదల**



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 26:**
మెదక్ జిల్లాలో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర స్థాయిలో మత్స్యకారు లకు సబ్సిడీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఏవో యాదగిరి అన్నారు. సోమవారం నార్సింగి మండల పరిధిలోని కసాన్పల్లి చెరువులో నార్సింగి మత్స్యశాఖ సభ్యుల ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెరువుకు పూజలు నిర్వహించి అనంతరం 40,430 చేప పిల్లలు ఏవో యాదగిరి, మత్సశాఖ సభ్యుల చేతుల మీదుగా చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ప్రెసిడెంట్ వేణు, ఉపాధ్యక్షులు ఎల్లం, మాజీ ప్రెసిడెంట్ సాయిలు, స్వామి, శ్రీను, వారాల రాజు, వట్టపు ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు





**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి.**
మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అదేవిధంగా నేరేడ్మెట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రముఖ అంబేద్కర్ రిస్ట్ త్యాగరాజు విచ్చేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ నిర్మాణ జాతిపిత విశ్వ జ్ఞాని భారతరత్న. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కరు నిర్మించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమన్వయం కల్పించింది 1948 నవంబర్ 26 తేదీన భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు ఈరోజు ఇప్పటికీ రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు కావస్తున్న రాజ్యాంగపరంగా ఏమి సాధించలేక పోతున్నామన్నారు భారతీయులైన హిందువులు ముస్లింలు క్రైస్తవులు సిక్కులు మరియు ఏ మతాన్ని నమ్మని వారిచే ఒప్పుకున్న గ్రంథం మహా పవిత్రమైన రాజ్యాంగం అదే మన భారత రాజ్యాంగం అని కొనియాడారు అందరు కలిసి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంబించాలని ప్రభుత్వాలకు సూచించారు .పి ఎస్ శ్రీనివాస్ గంగాధరి కృష్ణ ఈ గణేష్ రాజయ్య . జిఎం రమేష్.తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మరమ్మత్తుల కారణంగా

**హైమద్ గూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్**

అహ్మద్ గూడ 11కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో మరమ్మత్తుల కారణంగా బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుంది. అహ్మద్గూడా రాజీవ్ గృహకల్ప, హరిదాస్ పల్లి, సింధువనం కాలనీ, గురుకుల్ పాఠశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏ ఈ .రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

# జిల్లా భరోసా సెంటర్‌లో ఔట్ సొర్సింగ్ పద్ధతిపై పని చేయుటకు 3 ఖాళీలు. - జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి



వికారాబాద్ జిల్లా భరోసా సెంటర్ లో ఔట్ సొర్సింగ్ పద్ధతిపై పని చేయుటకు 3 ఖాళీలు ఉన్నాయి అందుకు గాను అర్హత కలిగి ఆసక్తి గల మహిళా అభ్యర్థులు జిల్లా పోలీస్ కార్యలయం లోని భరోసా కేంద్రం నందు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పి శ్రీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ తెలిపినారు. అందుకు సంబందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సెంటర్-కొ-ఆర్డినేటర్(1), సపోర్ట్ పర్సన్(2), ఈ ఉద్యోగ నియామకాలు ఒక సంవత్సరం కాలవ్యవధి కొరకు మాత్రమే. అదే కాలవ్యవధిలో ఆవశ్యకత బడ్జెట్ ప్రకారం ప్రతి సంవత్సరం పొడిగించ బడుతుంది. నియామకం మొత్తం డి బిజినెస్ సోలుషన్స్ ఏజెన్సీ నుంచి జరుగుతాయి. బయో-డేటా, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, అనుభవం సర్టిఫికెట్స్, అడిగిన పత్రాలు అన్ని మెయిల్ %ఎబంఅవం౦శీశ్రీబ్అశీఅఓఓఏస్త్రఘఅశ్రీ.షిఎ% ద్వారా, లేదా వాట్సాప్ 8712670063 ద్వారా పంపగలరు అని తెలియజేయడం జరిగింది.

అర్హత నిబంధనలు

1. సెంటర్-కొ-ఆర్డినేటర్(1) కి ఎం ఏ/ఎమ్మెస్సీ/ సైకాలజీ విద్యార్హత కల్గి 2 సంవత్సరాల అనుభవం కల్గి ఉండాలి. రెమ్యూనరేషన్ 30,000 రూపాయలు.

2. సపోర్ట్ పర్సన్(2) కి మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎం ఎస్ పి) విద్యార్హత కల్గి ఒక సంవత్సరం అనుభవం కల్గి ఉండాలి. రెమ్యూనరేషన్ 20,000 రూపాయలు.

# వివిధ రంగాలలలో విశేష సేవలు అందిస్తున్న క్రిష్టియన్ వ్యక్తులు సంస్థల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వముచే నిర్వహించబడు క్రిస్మస్ వేడుకల కార్యక్రమములో ఎంపిక చేయబడిన అర్హులయిన క్రైస్తవ అభ్యర్థులు/ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వముచే గౌరవ సత్కారము పొందుట కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కే.హన్మంత్ రావు తెలియజేశారు. సామాజిక సేవారంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాలలో 10 సంవత్సరముల పైబడి విశేషమయిన సేవలు అందించిన క్రైస్తవులు విద్య, సామాజిక సేవా రంగాలలో 30 సంవత్సరములు పైగా సేవ చేస్తూ ఉన్నటువంటి క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారం అందుకొనుటకు అర్హులు.

ధరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు / సంస్థలు తమ ధరఖాస్తులను నిర్ణీత నమూనాలో సంబందిత జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గారికి తేదీ: 23-11-2024 నుండి 05-12-2024 లోగా తమ దరఖాస్తులను జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, ఐ డి ఓ సి వికారాబాద్ రూం నంబర్ ఎస్ %-% 17 నందు అందచేయవలెను. నామినేషన్లు అంతర్జాలము నందు గాని లేదా జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము వికారాబాద్ నందు గాని పొందవచ్చును. మరిన్ని వివరాలకు 040-23391067 ఈ నెంబర్ నందు సంప్రదించగలరు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశం



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను, అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉంది. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయన్నారు. సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా సేకరించాలని, ధాన్యం విక్రయించిన రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సి.ఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన ఇన్చార్జి మంత్రులు, ఇన్చార్జి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నివేదికను ప్రతిరోజు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా,మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలి. 'రాష్ట్రంలో 66లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారు. ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తుంది. ఆ ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి' అని హెచ్చరించారు. .ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు పండగను జరుపబోతున్నాం. దానిని పురస్కరించుకొని 28, 29, 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో వ్యవసాయ అనుబంధ రంగాల ఎగ్జిబిషన్ ఏర్పాటు, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ, ఆదర్శ రైతులతో రైతు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 30న జరిగే రైతు పండుగను కలెక్టర్లు అందరు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.




# కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్‌ని సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజ్ యాదవ్‌ని సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మినిస్టర్ శ్రీధర్ బాబు ఆదర్శనగర్ న్యూ ఎమ్మెల్యే క్వాటర్స్ సాధనవేణి మహేందర్ యాదవ్ , పల్లగొర్ల మోదీరాందేవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్, పాక స్వామి యాదవ్, ఎడ్ల మహాలింగం యాదవ్, మణికంఠ గౌడ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీల పట్ల జరుగుతుంది అని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రావలసిన వాటా విద్యా ఉద్యోగం రాజకీయ రంగాల్లో తెలంగాణ కర్ణాటక మరియు భారతదేశవ్యాప్తంగా జనాభా దామాషా పద్ధతిని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వాటా కోసం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనుకబడిన అణగారిన వర్గాలు పోరాడుతున్నారు. వాటా కోసం కేంద్రంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. భారతదేశ వ్యాప్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఇంకా అణగారిన వర్గాలకు సరైన వాటా కోసం పోరాడాలని నాగరాజుకి విన్నవించారు. వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ మా కాంగ్రెస్ పార్టీ బీసీ ఎస్సీ మరియు మైనార్టీలకు వెనుకబడిన అన్ని వర్గాలకు రాహుల్ గాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కులగణన జనగణన చేపట్టి అన్ని వర్గాలకు రాజకీయం విద్యా ఉద్యోగ రంగాల్లో వాటా ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. త్వరలో జరగబోయే సర్పంచి జెడ్పిటిసి ఎలక్షన్లలో బీసీలకు మరియు అన్ని కులాల వారికి దామాషా పద్ధతి తో వాట కల్పించే విధంగా మేము కూడా ప్రభుత్వాన్ని అడిగి అన్ని ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు మరియు ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం అధ్యక్షులు మధు యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, మైనార్టీ సంఘం ముస్తఫా, అశోక్ ముదిరాజ్, రజక సంఘం కృష్ణ, కుమ్మరి సంఘం దేవేందర్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త







బి హెచ్ ఈ ఎల్ టౌన్ షిప్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, శేరినల్లగండ్ల, శేరిలింగంపల్లి యందు విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ . అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ . రవీందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగ ఆచార్యులు రాందాసు మాట్లాడుతూ "1949 నవంబరు 26న భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు. ఈరోజునే 'భారత రాజ్యాంగ దినోత్సవం'గా జరుపుకుంటున్నాము. దీనినే గతంలో 'నేషనల్ లా డే'గా జరుపునేవారము. అంబేద్కర్ 125 జయంతోత్సవమైన 2015వ సంవత్సరము నుండి 'భారత రాజ్యాంగ దినోత్సవం'గా జరుపుకుంటున్నాము. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26నుండి ఇండియా సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవరించినది. అందుకనే మనం యేటా జనవరి 26న రిపబ్లిక్ డే వేడుకలను జురుపుకుంటున్నాము" అని అన్నారు. "భారత రాజ్యాంగం కుల, మత, ప్రాంత, లింగ, భాషా వివక్షలు లేకుండా అందరికి అన్నీ అందిస్తూ ఉంది. రాజ్యాంగ విధులకు లోబడి సుపరిపాలన కొనసాగించడానికి రాజ్యాంగంలో మూడు వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. అవి

1. న్యాయ వ్యవస్థ (తాలూకా న్యాయస్థానం నుండి భారత సుప్రీంకోర్టు వరకు) ఇది చట్టాన్ని సమర్థిస్తుంది.
2. శాసన వ్యవస్థ (శాసనసభ, శాసనమండలి, లోక్ సభ, రాజ్యసభ) ఇవి చట్టాలను రూపొందిస్తాయి.
3. కార్యనిర్వాహక వర్గం (తహసీల్దార్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు) ఇవి శాశ్వతము. తాత్కాలిక కార్యనిర్వాహకము 5 సంవత్సరములకు ఒకసారి ఎన్నుకోబడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలలోని మంత్రివర్గ సభ్యులు (ప్రధాన మంత్రి, కేంద్ర ప్రభుత్వ మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు మరియు మంత్రివర్గ సభ్యులు) వీరు చట్టాన్ని అమలు చేస్తారు. ఈ మూడు వ్యవస్థలు దేనికవే స్వతంత్రగా రాజ్యాంగానికి లోబడి వ్యవహరిస్తాయి. ఈ మూడింటికన్నా రాజ్యాంగమే సుప్రీం. " భావి భారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి. అలాగే ప్రతి పౌరుడు కూడా రాజ్యాంగాన్ని గౌరవించాలి" అని కోరారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు సురేష్, కమల్, నాగరాజు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్ నమోదు చేసుకోవాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం భారత రాజ్యాంగము దినోత్సవం సందర్భంగా ఓటరు అవగాహన్ కార్యక్రమంలో బాగంగా పట్టణం లో ఎన్నె పల్లి చౌరస్తా నుండి ఎన్ టి ఆర్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన 2కే రన్ ను అదనపు కలెక్టర్ సుదీర్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి గార్లతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025లో బాగంగా ఓటరు అవగానః కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఓటు హక్కు ఆయుధం లాంటిదని, అయుదాన్ని మన చేతుల్లో తీసుకోవాలంటే తప్పని సరిగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు ఇందుకు గాను ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఏం ఆర్ ఓ , బి ఎల్ ఓ ల దగ్గర, ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో గాని , పక్క ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్ళు , అక్కా చెల్లెలు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయించాలని అన్నారు. జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఓటు అమూల్యమైనదని,18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటు హక్కు పై అవగాహనా కలిపించుకొని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో స్వీప్ నోడల్ అధికారి ఏం.ఎ సత్తార్ , డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు , వివిధ శాఖల ఉద్యోగులు , అన్ని కళాశాల ల , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి స్పందన

హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 26)



పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిధి 4వ వార్డు లోని శాంతినగర్ కాలనీలో ఆశ్రయ హ్యాండ్ ఆఫ్ హోప్, హోప్ వాలా ఆధ్వర్యంలో కాలనీ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్లాప్ రాష్ట్ర అధ్యక్షుడు మనియాద రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావిజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల అరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అబినందనీయమని అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచిత వైద్యం అందించాలని హోప్ వాలా ఫౌండేషన్ ఆశయం గొప్పదని,వారి సేవలు నిరంతరంగా కొనసాగించాలని అన్నారు. శిబిరంలో పాల్గొన్న వారికి, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వైద్యులు బీపీ, షుగర్, ఎక్స్ రే, ఈసీజీ, రక్త పరీక్షలు, దంత పరీక్షలు, కంటి పరీక్షలు ,సుమారు 300 పైగా మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.. ఈ సందర్భంగాహోూప్ వాలా నిర్వాహకులు డా.దివాకర్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని డా.దివాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భరత్, మణివర్మ, కరిష్మా, మనోజ్ఞ, శ్రీధర్, కోఆర్డినేటర్ జయరాజ్, అనిల్, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్లు కుసుమ, నర్సింహ, సామ్యుయేల్, పారామెడికల్ సిబ్బంది రవి, సుబ్రహ్మణ్యం, కుమార్ వేల్ సార్, పాస్టర్ సిల్వధర్, స్థానికులు సామేల్, డొమినిక్, జాన్, ఎలిషారాజు, రహ్మతుల్లా, నాగరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేడు హహనాలకు వేలం పాట

హయత్ నగర్ నీలగిరి వార్త ( నవంబర్26):

హయత్ నగర్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషను పరిధిలో వివిధ కేసులో స్వాధీనం చేసుకున్న 10 హహనాలను ఈ నెల 27, బుధవారం ఉదయం 11-00 గంటలకు హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసు కార్యాలయంలో జిల్లా ప్రొహిబిషన్-ఎక్సైజ్ అధికారి సరూర్‌నగర్ అధ్వర్యంలో వేలం వేస్తున్నట్లు హయత్ నగర్ సిఐ దన్వంత్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొన్నవచ్చున్నారు.

# హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు ఘనంగా సన్మానం



హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 26):

హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణలను డివిజన్ నాయకులతో కలిసి మంగళ వారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, జి. శ్రీనివాస యాదవ్, వి. శ్రీనివాస్, సుధాకర్, డి. శ్రీనివాస్ ముదిరాజ్. పప్పీ, జి. ప్రకాష్, సల్మాన్ ఖాన్, మనోజ్, గోవర్ధన్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.






వికారాబాద్, నవంబర్ 26:

స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో మెప్మా, గురుకుల పాఠశాల విద్యార్థులు,సెర్ప్ మహిళా సంఘాల సభ్యులచే రంగోలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మహిళలు వేసిన ముగ్గులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించి, వారిని అభినందించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, స్వీప్ నోడల్ అధికారి సత్తార్ , డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మెప్మా పిడి రవికుమార్, డీఈఓ రేణుకా దేవి, డిపిఓ జయసుధ, డీఎస్సీ డివో మల్లేశం, ఆర్డిఓ వాసు చంద్ర లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేవరకొండ పురపాలక కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని జరిపి రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ స్టాఫ్ ఇతర సిబ్బందిచే భారత రాజ్యాంగ ప్రియాంబుల్ చదివించడం జరిగింది. భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛా, సమానత్వం, హక్కులు,సామాజిక,ఆర్థిక బేధాలు,వివక్ష లేకుండా ప్రజలను దేశాంగ కలిపి ఉంచడంలో రాజ్యాంగానిది ఎంతో కీలక పాత్ర అని 26-11-1949 రోజున భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని కావున 2015 సంవత్సరం నుంచి ఈ రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

# అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నారికి 15వేల రూపాయలు అందజేత

దేవరకొండ నీలగిరి వార్త



గుర్రంపోడ్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన అందుగుల లాస్య

అందుగుల సైదులు .గత నెల క్రితం జ్వరం వచ్చింది వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు. హాస్పిటల్‌కి వెళ్లగా బ్రెయిన్‌లో వాటర్ జాం అయినాయి అని డాక్టర్‌లు తెలిపారు. వెంటనే హైదరాబాద్‌లోని హాస్పిటల్‌లో జాయిన్ చేసి ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే సైదులు అప్పులు తీసుకొచ్చి పాపకు ట్రీట్మెంట్ చేయించారు.మళ్ళీ తరచుగా హాస్పిటల్ కి వెళ్లాల్సిన పరిస్థితిలో డబ్బులు లేక వెళ్లలేకపోతున్నారని తెల్సి హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్వాయి గ్రామానికి వెళ్లి 15000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు అన్వేష్ రెడ్డి, కేస నరేష్, సాయిచంద్ర, రిషి, అంజి పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నీలగిరి వార్త పాలకీడు

రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక జడ్పీహెచ్ఎస్ పాలకీడు పాఠశాల నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు పాలకవీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఆశయాలు, లక్ష్యాలను, విధులను, రాజ్యాంగ ప్రవేశిక గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ ఆశయాలు, లక్ష్యాలు అనుగుణంగా భవిష్యత్తు రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రార్థన సమయంలో విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రవేశిక గురించి ప్రతిజ్ఞ చేయించారు అనంతరము విద్యార్థుల చేత ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ కార్యక్రమము వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ పోటీలో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, కుక్కడపు సైదులు, ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, రహమత్, సుభాషిని, నరేష్, నర్సోజి తదితరులు పాల్గొన్నారు.

## పాలకవీడు మండలం షూటింగ్ షూటింగ్



నీలగిరి వార్త పాలకీడు

పుష్ప ఆడియో వీడియో యూట్యూబ్ ఛానల్ సంయుక్త నిర్మాణంలో మిర్యాలగూడ హీరో రమేష్ చౌహాన్ తీస్తున్న ప్రైవేట్ సాంగ్ షూటింగ్ మంగళవారం పాలకవీడు మండల పరిధిలో శూన్య పాడులో మూసీ నది పరిసర ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో రమేష్ చౌహన్ మాట్లాడుతూ నేను పుట్టిన ఉమ్మడి జిల్లాల్లో షూటింగ్ చేసుకోవడం నేను చేసుకున్న అదృష్టమని అన్నారు ఈ పాట తెలుగులో చేస్తున్నానని నిన్న వాడపల్లి పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేశామని ఈరోజు పాలకవీడు మండలంలో ఉన్నటువంటి పరిసర ప్రాంతాల్లో తీశామని అన్నారు అదేవిధంగా వీడియో సాంగ్ కొరకు హైదరాబాదు వరకు వెళ్లే పరిస్థితి లేకుండా మనకు ఆహ్లాదకరమైన వాతావరణం అందమైన లోకేషన్లు మన ఏరియాలో ఉన్నాయని షూటింగ్ జరిగేటప్పుడు ప్రజలందరూ సహకరించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నటి మహాలక్ష్మి డైరెక్టర్ ఆకాశ భాను నటులు మధు చౌహాన్ జాన్ పహాడ్ దర్గా రాజీవ్ సందీప్ కెమెరామెన్ నాని తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన



దేవరకొండ నేరడుకొమ్ము నీలగిరి వార్త

నేరేడుగొమ్ము మండల పరిధిలోని పెద్దమునిగల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనా వద్ద బాలునాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు గ్రామాలలో ఎటువంటి అభివృద్ధికి తోడ్పడలేదని తన దృష్టికి రావడంతో గ్రామ కాలనీవాసుల సమస్యలు తీర్చడం కోసం సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,పాప నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, చందంపేట మాజీ ఎంపీపీ గోవింద్ యాదవ్,గిరి యాదయ్య,సురేందర్ రెడ్డి, కేతావత్ రమేష్ నాయక్, శభాష్ నాయక్,జైపాల్ నాయక్,బంగారి,ముత్యాలు,బాబు రామ్ నాయక్, హేమ్లు నాయక్, మకట్ లాల్,డి ఈ జీవన్ సింగ్, ఏ ఈ ఇందిరా,రాజు నాయక్, ఎంపీడీఓ ప్రవీణ్ శ్రీధర్, ఏపీవో ఇర్మీయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### హాజరైన జడ్పీ సీఈవో మండల ప్రత్యేక అధికారి బి శిరీష

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 26





మునగాల: మండలకేంద్రంలోని ఎమ్మార్పీఎస్ %ꦂ% ఎం.ఎస్. పి. మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య,లంజపల్లి శ్రీను,ఆధ్వర్యంలో75వ భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ సీఈవో మండల ప్రత్యేక అధికారి బి శిరీష, మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందరికీ స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ప్రసాదించి మహిళలకు హక్కులు కల్పించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించి, బడుగు బలహీన వర్గాలకు మైనార్టీ వర్గాలకు విద్యా వైద్యం రాజకీయ అవకాశాలను కల్పించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని,ఈసందర్భంగా కొనియాడినారు,ఈకార్యక్రమంలో పాల్గొన్న అందరితో అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది,ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు,ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, ఏపీవో శైలజ,పంచాయతీసెక్రెటరీ చంద్రశేఖర్,ఎమ్మార్పీఎస్%ꦂ% ఎంఎస్.పి.మండలఇన్చార్జి లంజపల్లి శ్రీనుమాదిగ, మహాజనసోషలిస్ట్ పార్టీజిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ,ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్,ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు:గుడిపాటి కనకయ్య, మొలుగూరి శ్రీకాంత్, కొలికపంగు శ్రీను, ఎల్ వినయ్ కుమార్, ఎల్ వెంకటేశ్వర్లు, ఎస్కే కాసిం, తదితరులు పాల్గొన్నారు.

## గోవు పవిత్రతకు, శుభానికి చిహ్నం



నీలగిరి వార్త, సూర్యాపేట:

భారతీయులు ఆవును గోమాత అని పిలుస్తారని, గోవు పవిత్రతకు శుభానికి చిహ్నం అని శ్రీ సాయి మందిరం అర్చకులు గంగాధర శర్మ తెలిపారు. మంగళవారం కార్తీక బహుళ ఏకాదశిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో గోపూజ నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గోవు యొక్క పాలు, మూత్రము పేడ ఎంతో పవిత్రమైనదని, ఆవును పూజించిన రోజున పనులు ప్రారంభించడం ఎంతో శుభ సూచకంఅన్నారు. శ్రీ కృష్ణ పరమాత్మ గోపాలకుడిగా వ్యవహరించాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. ప్రాచీన పవిత్ర భారతీయ సంస్కృతీ సంపదలకు ప్రతీక గోమాత అని భారతీయులకు అనాది నుంచీ ఆరాధ్య దేవత గోవు అన్నారు. మానవ జాతికి ఆవుకన్న మిన్నగా ఉపకారం చేసే జంతువు మరొకటి లేదన్నారు. గోవులు అధికంగా క్షీరం ఇవ్వాలనీ, అవి ఎన్నడూ ఎవరిచేతా దొంగిలింపబడరాదనీ, దుష్టుల వాతపడగూడదనీ, అధిక సంతతి పొందాలనీ, యజుర్వేదంలో చేయబడిందన్నారు. యజ్ఞ యాగాదులలో హవనానికై దుగ్ధ ఘృతాలనందించే గోవు సకల ప్రాణికోటికీ జీవాధారమైనదనీ, గోసేవ వల్ల ధీరోదాత్త గుణాలు అలవడగలవనీ, ధన సంపదలు వృద్ధి పొందగలవనీ ప్రశంసించబడిందనీ తెలిపారు. ఆవు కొమ్ములు మూలంలో బ్రహ్మ, విష్ణువు నివసిస్తారు. అగ్రభాగాన తీర్థస్థానములు, స్థావర జంగమములు అలరారి వున్నాయనీ శిరస్సుకు మధ్యభాగం శంకరుని గేహ, బిగువు అంగాలలో చతుర్దశ భువనాలు ఇమిడి ఉన్నాయి అని అథర్వణ వేదం చెబుతున్నదని పేర్కొన్నారు.

ఏక్కడైతే గోవులను పూజిస్తారో ఆ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, శ్రీ వాసవి ఎన్ క్లైవ్ సభ్యులు మీలా లక్ష్మణ రావు, శ్రీ రాం కృష్ణా రావు, నంద్యాల నరేందర్ రెడ్డి,గుండా పరమేశ్, తాటి కొండ రమేష్ ,బ్రాహ్మదేవర మదు,మీలా శ్రీదేవి, బచ్చునీరజ, పండరి కిరణ్మయి, నంద్యాల స్వాతి, పారేపల్లి జ్యోతి,గుండా శైలజ, గుంటూరు శ్యామల, కొడిత్యాల నర్మద, బ్రహ్మదేవర సరస్వతి, శ్రీరామ్ రుక్మిణి, తాటి కొండ అనురాధ తది తరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

నీలగిరి వార్త పాలకీడు






స్వాతంత్ర భారతాన్ని ఇప్పటికీ బలంగా,స్థిరంగా, క్రమ బద్ధంగా నడిపిస్తున్నభారత రాజ్యాంగానికి ఆమోదం లభించిన నేటి రోజును గౌరవించుకుంటూ నేడు సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామ సచివాలయంలో భారత జాతీయ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు మరియు ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు విచ్చేసి జాతిపిత మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి సత్కరించారు. తదుపరి గ్రామ సచివాలయం పారిశుధ్య సిబ్బందికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు మాట్లాడుతూ దేశ ప్రజలం దరికి న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రా తత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా సామాజిక న్యాయం విలువలకు పెద్దపీట ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ దేశ ప్రజలందరికి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఏడాది పాలన పురస్కరించుకొని ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా మండలంలోని ప్రతి గ్రామములో ప్రజా పాలన ఆరు గ్యారంటీలలో గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి మహిళకు అయిదు వందల రూపాయల సబ్సిడీ సిలిండర్ ను అందించడం జరుగుతుందని ప్రతి మహిళ కళ్ళల్లో ఆనందం కలుగుతుందని తెలిపారు. అర్హులైన నిరు పేదలకు అయిదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయడం జరుగుతుందని, రైతులకు రైతు భరోసా పేరుతో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని,ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు అన్నారు. స్కిల్ యూనివర్సిటీ తో రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు, గిరిజన శిక్ష ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాల అందుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజమూరి వెంకటేశ్వర్లు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పోతురాజు జ్యోతి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు వసుంధర,బిసి సెల్ పేరూరి నాగయ్య,ఐటిసెల్ శేషు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మైనారిటీ షేక్ బాలసైదా, సైదులు ,పెద్ద మస్తాన్, మల్లేష్, కృష్ణ,శ్రీను,చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధమైన న్యాయమైన హక్కు




### ఏమ్మార్పిస్ విజయోత్సవ సభలో టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజుమాదిగ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

గత 30 సంవత్సరాలుగా మాదిగ, మాదిగ ఉపకులాలకు అందాల్సిన రిజర్వేషన్ ఫలాలను మాలలే అనుభవించారని నేడు మాదిగ మాదిగ ఉపకులాలకు రాజ్యాంగ ఫలాలు అందించేందుకు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిందని, వర్గీకరణ ను రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కాలయాపన లేకుండా అమలు చేయాలని టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ అన్నారు. మంగళవారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ధర్మం గెలిచిన టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చినందుకు టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభలు పెడుతుంటే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అంటూ మాలలు డిసెంబర్ 1న బహిరంగసభ పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల బెంచ్ ఎస్సీ వర్గీకరణను కొట్టివేసిందని, ఆనాడు మేం ఏమి మాట్లాడలేదని నేడు సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తులతో వేసిన బెంచ్ అనుకూలంగా తీర్పు ఇస్తే మాలలు వ్యతిరేకించడం అంబేద్కర్ ను , రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి డబ్బు, హోదా, మీడియాతో మాలలను ఊసిగొల్పుతూ ఎస్సీ వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఎవరూ అడ్డుపడిన ఎస్సీ వర్గీకరణ ఆగదన్నారు. ఎబిసిడి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ కాబట్టే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఎస్సీలమంతా కలసి ఉంటే రాజ్యాధికారం సాధిస్తామని అన్నారు. అంతకు ముందు ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి టీఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిరసనోళ్ళ బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాషపంగు సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జానయ్య, గండి బాలరాజు, రామస్వామి, కొత్తపల్లి వెంకన్న, సింగపాటి జంగయ్య, మామిడి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పాతకొట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్, నియోజకవర్గ ఇంచార్జి పిడమర్తి కమల్, మహిళా అధ్యక్షురాలు మాతంగి కళమ్మ, కత్తి సుజాత, కాసర్ల సుధాకర్, యల్క బాలరాజు, నర్సింహ్మ, వగ్గు వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### హాజరైన ఎమ్మార్పీఎస్ , ఎం.ఎస్. పి. మండల జిల్లానాయకులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 26

మునగాల: మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఆధ్వర్యంలో75వ భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడంజరిగింది. ఈ కా ర్యక్రమానికి ఉద్దేశించి వారు,మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందరికి స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ప్రసాదించి హక్కులు కల్పించి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కును కల్పించి,బడుగుబలహీనవర్గాలకు ఆశాజ్యోతి, ఎస్.సి.ఎస్. టి. బీసీ, మైనార్టీ వర్గాలకు విద్యా వైద్యం రాజకీయ అవకాశాలను కల్పించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈసందర్భంగా కొనియాడినారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎం ఎస్ పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎం. ఎస్.పి. %ꦂ% ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మండలం ఇన్చార్జి లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య, ఎమ్మార్పీఎస్ %ꦂ% ఎంఎస్.పి.మండలఇన్చార్జి లంజపల్లి శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్,ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ నాయకులు పాతకోట్ల నరేష్, చిర్రసైదుబాబు, పేర్ల వీరబాబు, చిర్రా అంజి, కలపాల సైదులు, పాతకోట్ల విక్రం,మునగలేటి నాగేష్, పాతకోట్ల సురేష్, చిర్రా విక్రం, బచ్చలకూరి రాజేష్, పాత కోట్ల గోవర్ధన్,కుంభజడ లెనిన్, చిర్రా వివేక్,తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలి

### డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి శిరీష.





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 26

మునగాల మండల కేంద్రంలోని కస్తూరిబా, మోడల్ స్కూల్ లను మునగాల మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆమె పాఠశాల యొక్క రికార్డులు పరిశీలించిన అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పెడుతున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. వంట సామాగ్రిని స్టాకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సూర్యాపేట జిల్లా మహాసభ లను జయప్రదం చేయండి

### మండలకమిటీ సభ్యులుశాఖకార్యదర్శి నందిగామ సైదులు




మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 26

మునగాల:సిపిఎం సూర్యాపేటజిల్లా 3వ మహాసభల సందర్భంగా ఈ నెల 29వ తేదీన సూర్యాపేట గాంధీ పార్కులో జరుగు బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం శాఖకార్యదర్శి మండల కమిటీ సభ్యులు నందిగామ సైదులు పిలుపునిచ్చారు. ఈరోజు మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీగ్రామశాఖ సమావేశం రావులపెంట బ్రహ్మం, అధ్యక్షతనజరిగింది. ఈ సమావేశంలో నందిగామ సైదులు మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీల పోరాటాలు లేకుంటే పాలకవర్గాలు భూస్వాముల కార్పొరేట్ల బడా పెట్టుబడిదారుల అనుకూల విధానాల అవలంబిస్తూ ప్రజలను దోపిడీ చేస్తాయని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజలపై భారాలను మోపుతూ అంబానీ ఆదాని లాంటి బహుళ జాతి సంస్థలకు, వేలాది కోట్లు ప్రజాధనాన్ని కట్టబెడుతున్నారని విమర్శించారు. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ఉపసంహరించుకోవాలని మోడీ అండతో ఆదాని డొల్ల కంపెనీల బాగోతం అవినీతి చరిత్ర మరొకసారి బయటపడిందని ఆదానిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని. రైతు రుణమాఫీ రైతు భరోసా వెంటనే అమలు చేసి, ఐకెపి కేంద్రాల్లో దాన్యాలని కొనుగోలు చేసి రైతుల ఖాతాలో సకాలంలో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. రైతులకు 500 రూపాయల బోనస్ అన్ని రకాల ధాన్యాలకు ఇవ్వాలని కోరినారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో పోరాటాలని రూపొందించడానికి సూర్యాపేట జిల్లా సిపిఎం మహాసభలు వేదిక కానున్నాయని అందులో భాగంగా ఈ నెల 29న సూర్యాపేట గాంధీ పార్కులో జరుగు బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మాజీఉప సర్పంచ్.రావులపెంట బ్రహ్మం, ములకలపల్లి నాగరాజు, మంద శ్రీరాములు, షేక్ అత్తర్ పాషా, వట్టెపు శ్రీకాంత్, రావులపెంట సైదులు,రెడ్డబోయిన చంద్రయ్య, వటెపు భద్రయ్య, పాలపాటి జయరాజు, కత్తి అంజి,మిట్టగడుపుల రాములు, కామల్ల వెంకన్న, బుజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈనెల 29/11/2024 శుక్రవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే దీక్ష దివస్ సందర్భంగా ఈరోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ సమావేశానికి జిల్లా లోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు హజరైనరు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, కామారెడ్డి,ఎల్లారెడ్డి, జుక్కల్ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, జాజుల సురేందర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దిన్ తదితరులు పాల్గొని 29/11/2024 రోజున జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శాఖా గ్రంథాలయములో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

### పాల్గొన్న స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ విద్యార్థులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, శాఖా గ్రంథాలయంలో మంగళవారం నాడు భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లైబ్రేరియన్ కే. మధుబాబు మాట్లాడుతూ, భారత సామాజిక, ఆర్థిక పరిస్థితులు మరియు అనేక ఇతర అంశములను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన భారత రాజ్యాంగం చాలా గొప్పదని, అట్టి భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకొనుట ప్రతి భారత పౌరునికి గర్వకారణం అని పేర్కొన్నారు. అనంతరం స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ కరస్పాండెంట్ జి. భాస్కరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని విశేషములను ప్రతి భారత పౌరుడు తెలుసుకొని పాటించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ రెడ్డి, లైబ్రేరియన్ కే. మధుబాబు, ఉద్యోగార్థులు, పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి షీ టీం పై అవాహన కార్యక్రమం






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

దేవునిపల్లి పరిధిలో మంగళవారం జూనియర్ కళాశాల నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది. కార్యక్రమములో షీ టీం, సైబర్ క్రైమ్, ఏ హెచ్ టి యు గురించి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితులలో టోల్ ఫ్రీ నెంబర్లు 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ప్రతి మహిళ ఫోన్ నందు టి-సేఫ్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి ఇది మహిళలకు చాలా అత్యవసరమైనది అని తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పి ఎస్ సిబ్బంది ఏ ఎస్ ఐ మరియు కళాబృందం సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంలో 1 కోటి 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణనికి,1 కోటి 90 లక్షలతో కొలనూరు రామన్నపేట మధ్య రోడ్డు బ్రిడ్జి నిర్మాణనికి మల్కాపేట గ్రామంలో 90 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణనికి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 13 పనులకు 13 కోట్ల 40 లక్షలతో వివిధ పనులకు శంకుస్థాపన నిర్వహించడం జరిగింది రుద్రంగి మండల కేంద్రంలో 1 కోటి 50 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు బీటీ రోడ్డు నిర్మాణనికి 62 లక్షలతో రామకృష్ణాపూర్ పల్లె వద్ద కల్వర్టు నిర్మాణనికి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచంలో అన్నింటి కన్నా ప్రాముఖ్యమైనది

### కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాజ్యగాన్ని 80సార్లు సవరించి, 42వ రాజ్యాంగ సవరణతో ప్రజాస్వామ్యాన్ని హరించిన చరిత్ర కాంగ్రెస్ ది. ఎమర్జెన్సీ నీ విధించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్ల కోసం రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగటం సిగ్గు చేటు.
మోది హయంలోనే రాజ్యాంగానికి, అంబేద్కర్ గారికి పూర్తి గౌరవం దక్కింది.
బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార.



భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపి నేటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో రాజ్యాంగానికి మరియు రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక చదివి ప్రమాణం చేయటం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో అన్నింటి కన్నా ప్రాముఖ్య మైనదనీ 75ఏళ్లు గడిచినా ఇంకా పాలన ప్రజాస్వామ్య యుతంగా జరుగుతుంది అంటే రాజ్యాంగ గొప్పతనం అని అన్నారు. నేటి తరం ప్రతి పౌరునికి రాజ్యాంగం గురించి పూర్తిగా అవగాహన ఉండాలనీ అన్నారు. రాజ్యంగ నిర్మాణంలో ఎంతో మంది కృషి చేశారని అందరిలో డా. బి.ఆర్..అంబేద్కర్ పాత్ర గొప్పదనీ గుర్తు చేశారు.
బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార మాట్లాడుతూ రాజ్యగాన్ని 80సార్లు సవరించి, 42వ రాజ్యాంగ సవరణతో ప్రజాస్వామ్యాన్ని హరించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎమర్జెన్సీ నీ విధించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్ల కోసం రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగటం సిగ్గు చేటని అన్నారు. మోది హయంలోహనే రాజ్యాంగానికి, అంబేద్కర్ గారికి పూర్తి గౌరవం దక్కిందనీ అన్ని రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ లు నరేందర్, శ్రీనివాస్, నాయకులు భరత్, సురేష్, ఈశ్వర్, వేణు, వెంకట్ రెడ్డి,రాజేష్ పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



సామాజిక సమరసతా వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సామాజిక సమరసతా వేదిక కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మ రామచంద్రం మాట్లాడుతూ మన రాజ్యాంగం 1949 నవంబర్ 26 నుండి అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. నేటి వరకు మనమందరం కులాలకు,మతాలకు, స్త్రీ, పురుష భేదాలు లేకుండా కలసికట్టుగా మన రాజ్యాంగం పట్ల విధేయతతో ఉండడం వలన ప్రజాస్వామ్య బద్ధంగా మనం నిలువ గలుగుతున్నామని ఇలాంటి స్ఫూర్తి విధేయత లేని మన చుట్టూ ఉన్న దేశాలు విచ్చినం కావడం చూస్తున్నామని మిలిటరీ పాలన లోకి వెళ్లడం మనం గమనిస్తూ ఉన్నామన్నారు, కుల వివక్షత అంటరానితనం నేరమని మన రాజ్యాంగంలో పొందుపరచుకున్నామని తెలిపారు. మన రాజ్యాంగ పీఠికలో బందు భావన, సామాజిక న్యాయం, సామాజిక సమరసత, రాజకీయ సమానత అనే అంశాలను పొందుపరుచుకున్నామని చట్టం ముందు అందరం సమానం అని తెల్పడం జరిగింది. రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు మన దేశ పౌరులకు ఒక ఆభరణం లాంటివని, ఆదేశక సూత్రాలు సామజిక, ఆర్థిక సమానతకు పునాదులని తెలిపారు. మున్ముందు కూడా రాజ్యాంగం పట్ల విధేయతతో పరిరక్షించుదామని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక ఇందూర్ విభాగ్ సహ సంయోజకులు బాల్ రాజ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అమృత రాజేందర్, కృష్ణ మూర్తి, బాలకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, భూపాల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ముందు ధర్నా



### ఏఐటియు జిల్లా కార్యదర్శి కడారి రాములు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఏఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్లకి విషయం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై మా మనవి ఏమనగా దేశంలో రాష్ట్రంలో రైతులకు జస్టిస్ స్వామినాథన్ కమీషన్ చెప్పిన విదంగా పంట దిగుబడి అయ్యేంతవరకు ఎంత ఖర్చు అయ్యిందో దానికి అదనంగా 50% ధరను కలుపుకొని పంటకు రేటును నిర్ణయించాలని చెప్పినప్పటికీ అది అమలుకు నోచుకోవడం లేదు. చెప్పిన కేంద్రం దానికి అనుగుణంగా పర్యవేక్షణ లేక దళారులదే రాజ్యమయింది దీనికి తోడు కొట్లాడి సాధించుకున్న 44 చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు ఎఫ్డిఐ లకు అనుకూలంగా దేశ పౌరులను భానిసలను చేసే విదంగా 8 గంటల పని విధానంకు బదులు 12 గంటల పని విధానాన్ని అమలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి సింగరేణి లాంటి లాభదాయకమైన ప్రభుత్వ రంగ సంస్థలైన వాటిని రైల్వే లను ప్రయివేటు పరం చేసే కుట్ర జరుగుతోంది ప్రజాస్వామ్య దేశంలో విద్యా వైద్యం కార్పొరేట్ శక్తుల గుప్పిట్లోకి వెళుతున్నాయి,వాటిని నిరోదించాల్సిన అవసరం ఉంది ప్రభుత్వ రంగ కార్యాలయాలు సంస్థలు అన్నింటిలో క్యాజువల్ అని టెంపర్వరి అని ఔట్ సోర్సింగ్ అని నానా రకాల దోపిడీ పేర్లు పెట్టి ప్రజలనుఉద్యోగులను దోపిడీ చేస్తున్నారు ప్రజలను దోపిడీలనుండి రక్షించాల్సిన ప్రభుత్వాలే ఈ దోపిడీకి ఆజ్యం పోస్తున్నాయి ఇక నైనా ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ విధానాలను రద్దు చేసి నేరుగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకాలు చేపట్టాలి రాజ్యాంగం చెప్పిన విదంగా సమాన పనికి సమాన వేతనం అనే స్ఫూర్తిని నింపేలా నేషనల్ పే స్కేల్ చెప్పిన విదంగా కనీస వేతనాల చట్టం 26 వేలు ప్రతి కార్మికులకు అందేలా చూడాలి 8 గంటల పని విధానం అమలు దేశంలో కొనసాగించాలి అదనపు పనికి అదనపు వేతనం కచ్చితంగా చెల్లించాలి .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు కె.వి అనసూయ పోచయ్య మల్లయ్య ఎస్.నర్సయ్య చంద్రయ్య నర్సింగో మారుతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం మచ్చ అనసూయ గజ్జె దేవదాసు వేములరాజేశం ఆకెన సత్తయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# చైర్మన్‌ను కలిసిన మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీహరి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డికి వచ్చిన నూతన ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి. మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించిన జిల్లా అదనపు ఎస్పీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

75వ భారత రాజ్యాంగ దినోత్సవం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం యందు అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి అధికారులు సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో ఏ ఓ, రిజర్వు ఇన్స్పెక్టర్స్ నవీన్ కుమార్, కృష్ణ, ఎ.ఆర్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది, హొమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు 8 నెలల జైలు శిక్ష100/- రూపాయలు జరిమానా

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




దొంగతనం కేసులో ఇద్దరు నిందుతులకు 8 నెలలశిక్ష 100 రూపాయల జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి మంగళవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సి.ఐ వీర ప్రసాద్ తెలిపారు ఈ మేరకు సిఐ మాట్లాడుతు వేములవాడ పట్టణానికి చెందిన రుద్రవరం గ్రామానికి చెందిన ఊరడి రాజిరెడ్డి రెడ్డి తండ్రి మల్లయ్య 43 గల వారి గ్రామంలో మల్లికార్జున స్వామి టెంపుల్ మరియు హనుమాన్ టెంపుల్ లలో దొంగతనంనకు పాల్పడిన వారైనా %ూ%1 గోత్రాల నాగరాజు తండ్రి నరసయ్య 32 ముదిరాజ్ మంచిప్ప ముప్పల్ మండలం %ూ%2) మందల సాయికుమార్ తండ్రి మల్లయ్య 28 సంవత్సరం లు బురుజుగల్లి నిజామాబాద్ జిల్లా 3 మార్చి 2024 రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కి తరలించడం జరిగింది విచారణ అనంతరం విచారణ అధికారి గోపాల్ రెడ్డి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాది%శీ%చగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నేరస్తులకు 08 నెలల కారాగార జైలు శిక్షతో పాటు 100/- రూపాయలు జరిమానా విదించడం జరిగిందని సి.ఐ తెలిపారు.

# తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం : ప్రజలు..



### ★పాపం గుత్తెందారులు అంటున్న అధికారులు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీలో ప్రారంభమైన రోడ్డు నిర్మాణంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని అర్బన్ హెల్త్ కేంద్రం మీదిగా దీపక్ నగర్, శ్రీపతి నగర్, యూపీఎస్ పాఠశాల వరకు 78 లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. యూపీఎస్ పాఠశాల నుండి సుమారు 300 మీటర్ల మేరకు 40 ఎం.ఎం కంకర వేసి వదిలివేయటంతో శ్రీపతి నగర్, దీపక్ నగర్ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బస్తి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా పేరుక జగన్, చొప్పదండీ స్వామిలు మాట్లాడుతూ అధికారుల అండదండలతో గుత్తెందారుల ఇష్టానుసారంగా పేరుకే రోడ్డు నిర్మాణం చేసి ఎక్కడ పనులు అక్కడే నిలిపివేశారని రోడ్డు బేస్ భాగంలో వేసిన 40ఎంఎం కంకర పై వాటర్ క్యూరింగ్ సైతం సరిగా చేయడం లేదని రోడ్డు ఉంటుందా అంటూ మండిపడుతున్నారు. రోడ్డు నిర్మాణం కోసం నాలుగు రోజుల క్రితం ఇతర ముఖ్య మార్గాలలో కంకర, ఇసుక వేసి కనీసం నడవకుండా చేసి నాలుగు రోజులు గడుస్తున్నా పట్టించుకునే వారు లేరన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెల్లలన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గర్భిణులు, వృద్ధుల పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు.

**ప్రజలను మరిచి పాపం గుత్తెందారులు అంటున్న మున్సిపాలిటీ..**

చెన్నూరు శ్యాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపనలు చేసి ప్రారంభించిన రోడ్డులు, డ్రైన్ పనులను ఎక్కువ మైనెస్ టెండర్లు వేసి ధకించుకున్నారు గుత్తెందారులు. వారిలో కొందరు తమ రాజకీయ పలుకుబడిని మరికొందరు ఎమ్మెల్యేతో ఉన్న పరిచయం పేరుతో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం పనులు శరవేగంగా చేయడం జరుగుతుంది. ఇసుకలో నాణ్యత లేకపోవడం, తక్కువ మోతాదులో సిమెంట్ వాడటం, నిర్మాణంలో మట్టి పనులు పూర్తికాక ముందే మట్టి పై సిమెంట్ వేస్తూ పనులు చేయడం కనిపిస్తుంది. పరివేక్షణ చేయాల్సిన అధికారుల స్థానంలో కార్యాలయంలోని సామాన్య నిరుపేద తాత్కాలిక ఉద్యోగులను నామమాత్రంగా పెట్టి పనులు చేయడం జరుగుతుంది. ఇది ఏమిటి అంటూ పట్టణ మున్సిపల్ అధికారులను వివరణ కోరగా మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్ అధికారి మాట్లాడుతూ పాపం గుత్తాదారులకు గోదావరి ఇసుక దొరకడం లేదని అందుకని నాణ్యత లేని అక్రమ మార్గంలోని వాగులోని మట్టి ఇసుకను వాడుతున్నారని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. నాణ్యతకు సంబంధించి, అలాగే పరివేక్షణ గురించి మారు మాట్లాడకపోవడం పైగా గుత్తెందారులు పనులు చేయనంటే ఏమి చేయగలం అంటూ బాధ్యత గల అధికారులు బహిరంగంగా మాట్లాడటం జరుగుతుంది.

**పట్టించుకోని అటవీశాఖ శాఖ అధికారులు.**

మున్సిపాలిటీలో జరుగుతున్న కోట్ల రూపాయల పనుల్లో వాడుతున్నది మండలంలోని వాగులు, అటవీ ప్రాంతంలోని ఇసుక మాత్రమే అనేదే తేటతెల్లం. విధులు సక్రమంగా నిర్వహిస్తున్నామని చెపుతున్న అటవీశాఖ అధికారులకు ప్రభుత్వానికి మేలు చేయాల్సిన రాయితీతో కూడిన గోదావరి





ఇసుక స్థానంలో వందలాది ట్రక్టర్ లతో అటవీ భూములలోని ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ముఠాలు కనిపించకపోవడం కొసమెరుపు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష దీపోత్సవములు.



నర్సంపేట నీలగిరి వార్త.

స్థానిక నర్సంపేట సోమవారం మంగళవారం కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నర్సంపేట దేవాలయంలో సోమవారం రోజున సాయంత్రం 6:30 నుండి కార్తీక మాస దశమి సందర్భంగా స్వామివారికి దీపాలంకరణ కార్యక్రమం కనులవిందుగా భక్త మహిళా మణులమధ్య ఘనంగా జరిగినది, ఆలయ చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి కమిటీ సభ్యులు వె%శీ%శెట్టి శ్రీనివాస్ దుబ్బ రమేష్ రామగౌనిసుధాకర్ భక్తులు దాసరి శిరీష లక్ష్మి పద్మ స్రవంతి సావిత్రమ్మ సుకన్య శారద శ్రీవిద్య లక్ష దీపాలంకరణ శంఖ చక్రాలు, పట్టేవర్ధనలు పూలతొ కార్తీక దీపాలు ప్రమిదలతో భక్తి శ్రద్ధలతో కనులవిందుగా అలంకరించారు, అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు మాట్లాడుతూ దీపేన హరతే పాపం ఇంటిల్లి పాది దేవుడి ముందు దీప హారతి వెలిగిస్తే సర్వ పాపము హరిస్తుంది అని దీపం విశిష్టత కార్తీక మాసంలో ఆలయ దర్శనం దీపధానం వల్ల కుటుంబం సౌక్య%శీ%గా ఉంటుందని భక్తులనుద్దెశించి చెప్పారు, కార్యక్రమంలో అర్చకులు శ్రీకర్ భక్తులకు తీర్ధ ప్రసాధ వితరణ చేసినారు.

## వరంగల్ పోలీస్ కమిషరేట్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలములో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుని చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు.ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు.అనంతరం అదనపు డీసీపీ రవి పోలీసు అధికారులు,సిబ్బంది చేత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు, ఏసీపీ లు ఆర్. ఐలు ఇన్స్ స్పెక్టర్లు పరిపాలన విభాగం అధికారులు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 29న వరంగల్‌లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి.

**తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమాల్లో భాగంగా వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో మంగళవారం నాని గార్డెన్స్ లో ముందస్తు సన్నాహక సమావేశం తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దీక్ష దివాస్ వరంగల్ ఇంచార్జ్ జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ మంత్రి దయాకర్ రావు హాజరైనారు. ఈ యొక్క సన్నాహక సన్నాహక సమావేశాన్ని ఉద్దేశించి నరేందర్ మాట్లాడుతు ఈ నెల 29 న నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమం కు అందరూ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంబురాలు ఘనంగా నిర్వహించుకుందాం అని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే లు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## రైల్వేలో ఎస్సీ ఎస్టీ కార్మికుల సౌలభ్యాల పై రైల్వే మంత్రికి వినతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



నాగపూర్ అజ్నీ రైల్వే స్టేడియంలో మంగళవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో వేడుకల్లో కాజీపేట రైల్వే ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసీయేషన్ నాయకులు తరలివెళ్లి పాల్గొన్నారు. నాగపూర్ లో ఆల్ ఇండియా రైల్వే ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసీ యేషన్. జాతీయ నేతలు బి.ఎల్.బైరవా. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ దినత్సోవంలో సికింద్రాబాద్ డివిజన్ నేతలు ఎ.ఆర్.రాజశేఖర్. బి.వీరన్న. కె.ఎన్.రావు. కాజీపేట నాయకులు ఆర్.కుమారస్వామి. ఎం.ఎల్.నారాయణ, ఎల్.వెంకట్, బిక్షపతి. బాలరాజు, హరిబాబు, జక్రియ, నరేష్, ధన్రాజ్ తరలివెళ్లి పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం నర్సరీని సందర్శించిన జాయింట్ కమీషనర్ క్రిష్ణన్

**100 రోజులు ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకున్న కూలీలకు సన్మానం**

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన ఊరిలో - పనుల జాతర కార్యక్రమం**

**ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా సందర్శన**



ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 26.

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో నవంబర్ 26 1949 సంవత్సరం 75వ రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలులో భాగంగా జాయింట్ కమీషనర్ ఎమ్.ఏ క్రిష్ణన్ నర్సరీ ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన నర్సరీలో పెంచుతున్న వివిధ జాతుల మొక్కలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు.అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా 100 రోజులు ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకున్న కూలీలు కన్నోజు అమరావతి, సోమన బోయిన రాజ్యలక్షికి శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే పండ్రేగుపల్లి,ముదిగొండ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో (ఎమ్.డి.ఓ) ఎస్.శ్రీధర్ స్వామి,ఏపీడీ సీ.హెచ్ శ్రీనివాసరావు,ఈసీ వెంకటేశ్వర్లు,ఏపీ.ఎమ్ కల్పన, ఏ.పీ.ఓ రంగ నాయకమ్మ,గ్రామ పంచాయితీ సెక్రటరీ దేగల సురేష్ ఫీల్డ్ అసిస్టెంట్ గోపీ స్వరూప రాణి, టీ.ఏ రమేష్,నరేష్, నగేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## పిడి చట్టం కింద నాటు సారా నేరస్తుల నిర్బంధం

నర్సంపేట నీలగిరి వార్త.





ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాటు సారా నిర్మూలించడం కొరకు ప విస్తృతమైన దాడులు చేయడం జరుగుతుంది. అయినప్పటికిని కొందరు వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోకుండా మళ్లీ మళ్లీ నాటు సారా తయారీ, రవాణా, అమ్మకాలకు పాల్పడుతు ఉన్నారు. వరంగల్ జిల్లా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ధరావత్ ధన్ సింగ్ నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెక్కొండ మండలం చెరువు ముందరి తండాకు చెందిన బానోతు సరియ అనే వ్యక్తులు తరచుగా నాటు సారా తయారీ, రవాణా, అమ్మకం చేస్తూ పట్టుబడినారు ఇలాంటి వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చు కోవడం లేనందున వీరిపై నమోదైన కేసుల వివరాలతో వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇద్దరు నేరస్తులపై పిడి చట్టం ప్రయోగించి వారిని చర్లపల్లి సెంట్రల్ జైలులో నిర్బంధించడం జరిగింది. ఈ పి డి చట్టం కింద నిందితులను నిర్బంధించడానికి కృషిచేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ మురళీధర్ మరియు పరకాల సిఐ తాతాజీ, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి స్టేషన్ల ఎస్సైలు సిబ్బందిని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు అభినందించడం జరిగింది. నాటు సారా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు.వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఎవరైనా వ్యక్తులు అక్రమంగా నాటుసారా తయారు చేయడం రవాణా చేయడం అమ్మడం నాటు సారా తయారీకి కావలసిన ముడి పదార్థాలను అమ్మడం చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి బైండోవర్లు చేయడం జరుగుతుంది బైండోవర్లు ఉల్లంఘించిన వ్యక్తులను చట్టం ప్రకారం శిక్షించడం, అయినప్పటికిని మారకుండా తిరిగి నేరాలకు పాల్పడితే పిడి చట్టం ప్రయోగించడం జరుగుతుంది. కాబట్టి ఈ నేరాలలో ఉన్నటువంటి వ్యక్తులు తక్షణం నాటు సారా యొక్క నేరాలను విడిచిపెట్టమని హెచ్చరించడం జరుగుతుంది.

## రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భావిభారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకోవడంతో పాటుగా పాటిస్తూ ముందుకు సాగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు.రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఈ స్ఫూర్తి పెరుగుతుందని ఆమె కొనియాడారు.కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలోని ఏవీవీ డిగ్రీ కళాశాలలో నేడు ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఛాయా చిత్ర ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. వ్యాసరచన, వక్తృత్వ వికాస సహా వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన అనంతరం సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. . ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత ప్రత్యేకత అని పేర్కొన్న కలెక్టర్ రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పాటించడమే కాకుండా ఇతరులు నిర్వర్తించేలా సైతం చేయాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశం ప్రత్యేకత అని పేర్కొంటూ మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో అనేక దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికచే భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాటుగా వేదికపై రాజ్యాంగ పీఠిక ప్రత్యేకంగా ప్రదర్శింపచేశారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠికలోని అంశాలతో హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో కార్యక్రమ నిర్వాహకులనై కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, ఎంఈఓ అశోక్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ కాలేజీల బోధన సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయజ్ఞానం పెంపొందించుకోవాలి

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**



నర్సంపేట నీలగిరి వార్త.

ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య,అలుగుబెల్లి నర్సిరెడ్డి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి జిల్లాసైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల ప్రతిభాపాటవాలు వెలికి తీయవచ్చుఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి .వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నర్సంపేటలోని శివాని పబ్లిక్ స్కూల్లో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహించనున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు బసవరాజ్ సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి ,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి, వనరుల పెంపునకు సైన్స్ దోహదం చేస్తుందన్నారు. సైన్స్ ఫెయిర్ లాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించడం వల్ల విద్యార్థులలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. బాలలు అనారోగ్యం బారిన పడకుండా సేంద్రీయ వ్యవసాయం ద్వారా తయారైన ఆహారం తినాలని తెలిపారు. భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశమని,నూతన టెక్నాలజీని విద్యార్థులు ఆవిష్కరించి భావి శాస్త్రవేత్తలుగా తయారై ఉత్పత్తిని పెంపొందించే పనిముట్లు, వంగడాలను కనిపెట్టాలని కోరారు. అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విషయాల పైన ఆసక్తి పెంపొందించుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్ర సాంకేతికతపైన విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్లు, ఇన్స్పైర్ కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంస నీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి , వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా పరిషత్ సీఈవో రాం రెడ్డి, సిపిఓ గోవిందరాజన్, ఆర్ డి ఓ పి. ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, దుగ్గొండి తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు కొల్లూరి ఫ్లోరెన్స్, ఉంద్రాతి సుజన్ తేజ, కె. సుభాష్, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య,శివాని పబ్లిక్ స్కూల్ మోతే సమ్మిరెడ్డి, కరస్పాండెంట్ రాహుల్ వర్మ, ట్రస్మా నాయకులు నాగార్జున రెడ్డి, రమేష్, నిర్వహణ కమిటీ సభ్యులు పట్టాభి,వివిధ కమిటీల బాధ్యులు, ప్రెస్ కమిటీ కన్వీనర్ ఎల్ సుధాకర్ రావు, కో కన్వీనర్ పిన్నింటి బాలాజీ రావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు , వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

147 ఇన్స్పైర్ ప్రాజెక్టులను, 450 కి పైగా ఆర్బివిపి ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన ప్రారంభ నృత్యం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. శివాని పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్వాగతం నృత్యాన్ని చేశారు. మొదటిరోజు 1500 మందికి పైగా విద్యార్థులు సైన్స్ ఫెయిర్ సందర్శించారు.

27 ఉదయం 10:00 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సందర్శకులు వీక్షించడానికి తరలిరావాలని డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, వరంగల్ మండల కేంద్రము పరిధిలోని కొత్తవాడ, తుమ్మలకుంట లోని రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు వరంగల్ తహసీల్దార్. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న ఆహార వస్తువులను, మందులు, అలాగే విద్యార్థుల, సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల సంరక్షణ కొరకు ఇలాగే ప్రతి రోజు నగర పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాం అని తహసీల్దార్ ఇక్బాల్ తెలిపారు.

## 75 వ భారత రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న గురుకుల విద్యార్థినీలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ వరంగల్ తూర్పు కళాశాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కళాశాల ప్రిన్సిపల్ డా || %ఎ%.రాధిక వైస్ ప్రిన్సిపల్ డా|| %వీ%.మమత ఇతర అధ్యాపకులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సి పల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి రాజ్యాంగ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన కృషిని తెలియజేసారు విద్యార్థులు రాజ్యాంగం గురించీ చట్టాల గురించి తెలుసుకున్నారు. కళాశాల %చీూ% విభాగం వారు రాజ్యాంగ దినోత్సవం గురించి అవగాహన కలిగించడానికై నాయుడు పంపు నుండి కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించను

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా పరకాల ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం తనీఖీ చేసారు. తనీఖీ భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీయడంతో పాటు, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిషన్ అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండిరగ్‌లో వున్న ఎస్టీ,ఎస్సీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరకాల సబ్%-%డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చోరవ చూపించాలని, నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపిక సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ ఏసిపి కార్యాలయ అవరణలో మొక్కను నాటారు.

ఈ తనీఖీలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఏసిపి కిషోర్‌కుమార్ పరకాల సబ్%-%డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్‌స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్.ఐలు రమేష్, శివకృష్ణ, అశోక్,ప్రమోద్ కుమార్, పరమేశ్, యం.డి యాకూబ్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## 28న జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు

ఖమ్మం, నీలగిరి వార్త నవంబర్26:

ఈ నెల 28న ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రావురావు సోవువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో విజేతైలెన వారు జిల్లా స్థాయి టాలెంట్ టెస్టుకు నిర్ణీత సవుయంలోపు చేరుకోవాలని కోరారు.

# కరీమాబాద్ శ్రీ కాశి విశ్వేశ్వర దేవాలయంలో విశేష పూజలు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం కరీమాబాద్ బొమ్మల గుడిలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా దేవాలయంలో ఉదయం 5 గంటలకు శివునికి రుద్రాభిషేకం నిర్వహించడం జరిగినది. 10 గంటలకు అన్న పూజా కార్యక్రమంలో నిర్వహించి. 11 గంటలకు రుద్ర హెూమం ఘనంగా నిర్వహించి ఒంటిగంటలకు మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం ప్రదోషకాలంలో రుద్రాభిషేకం నిర్వహించి శివుని పల్లకి సేవ నిర్వహించి శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించి అన్న వితరణ ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాపర్తి శంకర్ శర్మ శివశర్మ రాజేందర్ శర్మ ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వగిలిశెట్టి అనిల్ కుమార్ ఆలయ మాజీ కొండూరు శివప్రసాద్ దంపతులు గడ్డం యుగంధర్ దంపతులు ధర్మకర్తలు వల్లగట్ల ధనలక్ష్మి నాగమణి ఆలయ క్లార్క్ సరిత ఆలయ మహిళా భక్త మండలి సభ్యులు కల్వ సుధారాణి టీ%శీ%గిలికారి నాగరాణి బొమ్మల శ్వేత వంచనగిరి లావణ్య మిట్టపల్లి లక్ష్మి ఆలయ సేవకులు పుప్పాల సంజీవ్ గొగికారి శ్రీకాంత్ రామగిరి రమేష్ వగిలిశెట్టి సాయి హేమంత్ రిత్విక్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవ కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# కేంద్ర విమానయన శాఖ మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి , ఎంపీ డా. కడియం కావ్య



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై మంత్రి తో చర్చించారు. ముఖ్యంగా వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేసి విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య మంత్రి ని కోరారు. దీనికి మంత్రి వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందని రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతులు, భూ సేకరణ పూర్తి చేస్తే రెండు ఏళ్లలో విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర రామ్మోహన్ నాయుడు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నాగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవలే వరంగల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, ఓఆర్ఆర్, విమానాశ్రయ ఏర్పాటుకు 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దింతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**తల్లిదండ్రుల ప్రోత్సహంతో చదువులో రాణించాను**

**నా భార్య స్ఫూర్తితో ఐఏఎస్ సాధించాను**

**పోటీ ప్రపంచంలో విద్యార్థిని, విద్యార్థులు చదువులో ఉన్నతంగా ఎదగాలి**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 26:**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మమీల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం త్రీ టౌన్ గాంధీ చౌక్ లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్ నందు రోటరీక్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని విద్యార్థినులకు ఏక రూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, సమయం త్వరగా గడిచిపోతుందని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందని, దీనికి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ఉదాహరణ అని అన్నారు. ఆలోచన చిన్నగా ఉంటే మనం ఇక్కడే నిలిచిపోతామని, పిల్లలు పెద్ద, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రతి రంగంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన లక్ష్య సాధనలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని అన్నారు. తన భార్య కేరళ రాష్ట్రంలో చిన్న ప్రాంతం నుంచి వచ్చి ముందు అధ్యాపకులుగా పని చేసి ప్రస్తుతం ఇండియన్ ఫారిన్ సర్వీస్ గా పని చేస్తున్నారని, పది మందికి మంచి చేయాలనే ఆలోచనకు తన భార్య నుంచి తనకు స్ఫూర్తి లభిస్తుందని అన్నారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక స్ఫూర్తి నిర్దేశించుకోవాలని, సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చదువుకోకపోయినా బిడ్డలు చదువుకోవాలని కష్టపడి చదువిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు. విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని నలుగురిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మల్లాది వాసుదేవారావు, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు,కె.పాపారావు, సాంబశివరావు, రవీంద్రనాథ్, హరి శ్రీనివాస్, సుధాకర్ రావు, ఇంటర్మీడియేట్ జిల్లా విద్యాధికారి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# నగర సమగ్రాభివృద్ధికి ఆర్థిక సహకారం అందించండి

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ స్ట్రాం వాటర్ డ్రైన్స్**

**పారిశుద్ధ్యం గ్రీన్ బడ్జెట్ కు నిధులు**

**అందజేయాలని వినతి.**

**16వ ఆర్థిక సంఘం సమావేశం లో**

**ప్రసంగించిన మేయర్.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
మంగళవారం న్యూ ఢిల్లీ లో 16వ ఆర్థిక సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో 10లక్షల కంటే తక్కువ జనాభా గల నగరాల కేటగిరిలో నగరం నుండి ప్రాతినిధ్యం వహించిన మేయర్ హాజరై నగరంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులు వాటికి అవసరమైన ఆర్థిక వనరుల గురించి మేయర్ 16 వ ఆర్థిక సంఘానికి నివేదించారు. ఈ సందర్భంగా మేయర్ నగర విశిష్టత ను తెలియజేస్తూ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గొప్ప చారిత్రక ప్రాముఖ్యతను కలిగి ఉందని వరంగల్ తెలంగాణలో రెండవ అతిపెద్ద నగరం గానే కాకుండా కీలకమైన విద్యా పారిశ్రామిక కేంద్రంగా మారిందని నగరం యొక్క వేగవంతమైన అభివృద్ధి రాష్ట్రంలో నగరానికి పెరుగుతున్న ప్రాముఖ్యత ప్రతిబింబిస్తుందని, నగరం మరింత అభివృద్ధి చెందడానికి అవసరమైన ఆర్థిక వనరులను అందించడం అత్యంత కీలకమని నగరం ఇటీవల 42 గ్రామాల విలీనంతో గ్రేటర్ గా ఆవిర్భవించిందని జీడబ్ల్యూఎంసీ విస్తీర్ణం 407.7 చదరపు కిలోమీటర్లకు విస్తరించిందని 2024 నాటికి నగర జనాభా 10.48 లక్షలకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రెండవ అతిపెద్ద నగరంగా వ్యూహాత్మక సాంస్కృతిక విలువను గుర్తిస్తూ, వరంగల్‌ను ప్రధాన పట్టణ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి సుముఖం గా ఉన్నారని పౌరుల ప్రాథమిక అవసరాలు తీర్చడానికి కార్పొరేషన్ తరపున కృషి చేస్తున్నామని నగరానికి ఆవశ్యమైన అవసరాలలో ప్రధాన మైన అంశాలను మేయర్ ఆర్థిక సంఘానికి నివేదించారు. అనంతరం మేయర్ కమిషన్‌కు విజ్ఞప్తి చేస్తు వరంగల్ అభివృద్ధి భవిష్యత్తు 16 వ ఆర్థిక సంఘం చేతుల్లోనే ఉందని సంఘం మద్దతుతో నగరం అభివృద్ధి చెందడానికి ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందజేయడానికి అవసరమైన వనరులను అందజేయాలని అభ్యర్థించారు.

# నేడు బడుగు బలహీన వర్గాలకు పండుగ రోజు

**ప్రజాస్వామ్యం పదిలంగా ఉంది అంటే**

**సామాన్య ప్రజలే కారణం.**

**రాజ్యాంగం మనకు కత్తి కంటే పదునైన ఓటు హక్కు కల్పించింది.**

**ఘనంగా ప్రజా పాలన... ప్రజా విజయోత్సవ వేడుకలు.**

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం.**



**జనగామ నీలగిరి వార్త.**
జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశంలోని అన్ని వర్గాల సమానత్వం కల్పించాలనే లక్ష్యంతో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సారథ్యంలో రచించిన రాజ్యాంగం అమోదించబడి నేటికి 75ఏళ్ళు పూర్తి అయ్యాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అంబేద్కర్ మనకు రాజ్యాంగం ద్వారా కత్తి కంటే పదునైన ఓటు హక్కును కల్పించారాని, దానిని అమ్ముకోకుండా సక్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు. రాజ్యాంగం ప్రజలకు మేలు చేయకపోతే అది రాజ్యాంగం తప్పు కాదు దాన్ని అమలు చేస్తున్న పాకులది, అధికారులది మాత్రమే నని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులైనా, అధికారులు అయినా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3ద్వారానే తెలంగాణ స్వరాష్ట్ర సాధన సాధ్యం అయిందని అన్నారు. దేశంలో ప్రభుత్వాలు విద్యా రంగానికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు పెద్ద పీట వెయ్యాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం గడవక ముందే 50వేల ఉద్యోగ నియామకాలను చేపట్టిందని అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకుందాం. ప్రజా పాలనను కొనసాగించుకుందామని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దార్మిక సదస్సులు

**ధర్మాచార్య శ్రీ దాస్యం. రంగనాధ స్వామి.**



**నర్సంపేట నీలగిరి వార్త.**
మంగళవారం స్థానిక ఉప్పరపల్లి గ్రామం శివాలయంలో కార్తీక మాసం పూరష్కరించుకొని హిందూ ధర్మ ప్రచారం పరిషత్తు తిరుమల తిరుపతి దేవస్థానములు సంయుక్తముగా చేపట్టిన ఐదు రోజుల ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మొదటి రోజు మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి విశిష్ట రామాయణం పై ఉపన్యాసకులు ధర్మాచార్య తిరుమల తిరుపతి దేవస్థానం బాధ్యులు దాస్యం రంగనాధ స్వామి ప్రవచనములు వినిపించారు శ్రీరాముడు మానవజన్మలో అవతరించాడు శ్రీమహావిష్ణువే రామావతారం మానవుడిగా జన్మించినారు, సీతాదేవి భూ ధరణి మాత నుండి వచ్చి మల్లీ భూమాతలోని వెళ్ళింది, శ్రీరాముడికి ఉన్న తండ్రిమాట జవాదాటాకు%శీ%డా అడవుల కెళ్లాడు, అతనితోనే సీతమ్మ తల్లి నడుస్తూ వెల్లి%శీ%ది ఒక స్త్రీ మూర్తి గృహిణి జీవన విధానం కట్టు బాట్లు, సంప్రదాయములు, భర్త పై గౌరవం, కష్టమొచ్చిన సంతోషంగా స్వీకరించడం, ఎన్నో కష్ట నష్టాలు అనుభవించిన దేవతా మానవ స్వరూపిని సీతమ్మ తల్లి భర్త గౌరవాన్ని కాపాడిన సాధ్వి ఆలా స్త్రీ జీవన లక్షణాలు ఆ సీతమ్మ తల్లి లో మనము చూడాలని ఆచరించాలని చెప్పారు, ఆనంతరం గ్రామస్థులు, శ్రీ రామా భజన సంకీర్తన భక్తులచే చేయించారు, ఆలయ అర్చకులు సోమేశ్వర శర్మ తీర్థ ప్రసాధముతొ కార్యక్రమం ముగించింది. కార్యక్రమం లో ఆలయ కమిటీ బాధ్యులు, విద్యార్థులు, చిన్నారులు మహిళలు పాల్గొని కార్యక్రమం విజయవతం చేశారు.

# మమతలో అరుదైన శస్త్ర చికిత్స

**తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం**

**మనత వైద్య సంస్థల సెక్రటరీ జయశ్రీ, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 26:**
మమత ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్సలతో పాటు, తక్కువ ఖర్చుతో అధునీక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నట్లు మమత వైద్య విద్యా సంస్థల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ తెలిపారు. మంగళవారం మమక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 26 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మనుత ఆసుపత్రిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి కూడా ఎంతో మంది రోగులు వైద్యం కోసం మనత ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. ఎన్నో క్లిష్టతరమైన రోగాలకు కూడా మమత ఆసుపత్రిలో చికిత్సలు అందించినట్లు తెలిపారు. ఇతర ప్రాంతాలలో వైద్య సేవలు పొంది చివరి దశలో మనక ఆసుపత్రిలో చేరిన వారికి కూడా వైద్య సేవలను అందించి వారి జబ్బును నయం చేసి క్షేమంగా ఇంటికి పంపించిన ఘనత మమత ఆసుపత్రిది అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునీక సౌకర్యాలతో అన్ని విభాగాలలో వైద్య సేవలు, శస్త్ర చికిత్సలను తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు తెలిపాడు. ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలను పేదలకు ఉచితంగా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మమత ఫౌండర్ చైర్మన్ పువ్వాడ నాగేశ్వరరావు, చైర్మన్ పువ్వాడ అజయ్కుమార్ సారధ్యంలో మనుత ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మనుతలో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

**న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్స: డాక్టర్ జగదీష్**

న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ తెలిపారు. హైదరాబాద్ వంటి నగరాల్లో ఐదు లక్షలకు పైబడి ఖర్చయ్యే శస్త్ర చికిత్సను ఆరోగ్యశ్రీలో విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆయన తెలిపారు. చింతకాని మండు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన 80 సంవత్సరాల జి, వెంకయ్య అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా తలనొప్పి, కళ్లు తిరగడు, నడుస్తూ తుళ్లిపడటం, ఏ పని చేయకపోవడు, అప్పుడప్పుడు వాంతులు అవ్వడు, కండూల బలహీనత, కంటి చూపు తగ్గదు వంటి సమస్యలతో బాధపడుతూ నవంబర్ ఒకటిన మమత ఆసుపత్రికి వచ్చాడని ఆయన తెలిపారు. వెంకయ్యకు ఎంఆర, సిటీ స్కాన్ ఇతర పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అతని బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ ట్యూమర్ కూడా మెదడు నుంచి వెన్నుపూసకు వచ్చే భాగంలో చిన్న మెదడు మేధోకాలదు మధ్యలో ఆ ట్యూమర్ ఏర్పడిందని డాక్టర్ జగదీష్ తెలిపారు. సాధారణ శస్త్ర చికిత్సలతో పాటు ల్యాప్రోస్కోపిక్, లేజర్ శస్త్ర చికిత్సలు కూడా మమతలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, వైద్య బృందం తదితరులు.



# కట్టు కాలువ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట నీలగిరి వార్త.**
వర్ధన్నపేట మండల పరిధిలోని బండవుతాపురం గ్రామ సమీపంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కట్టు కాలువ మరమ్మతులు రెండు దఫాలుగా సుమారు 16లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సేవలను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎంపీ డాక్టర్ కడియం



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నత మైనదని, అలాంటి రాజ్యాంగాన్ని అందించిన ఘనత డా.బీఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మా ట్లాడుతూ భారత దేశానికి రాజ్యాంగము ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజాకీయ, పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని, స్వాతంత్ర్యానికి పూర్వం దేశ ప్రజలకు వలస పాలకుల, రాజరికపు పాలకుల పాలనలో కేవలం పాలకులు చెప్పిందే అమలు అయ్యేదని భారత రాజ్యంగము ఆమోదం ద్వారా దేశంలోని కోట్లాది మంది ప్రజలకు విద్య, వైద్య సదుపాయాలు హక్కుగా పొందే అవకాశంతో పాటు అనేక పరిపాలన, రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కులు ప్రజలకు భారత రాజ్యాంగము ఆమోదం ద్వారా రాజ్యాంగ నిర్మాతలు దేశ ప్రజలకు కల్పించారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో డా. బిఆర్.అంబేద్కర్ పాత్ర మరువలలేనిదని అన్నారు.

# అంగన్వాడి భవనం మరియు సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**



**కారేపల్లి నీలగిరి వార్త నవంబర్ 26**
కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామం నందు ఈరోజు ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నూతన అంగన్వాడి భవన నిర్మాణం కొరకు 14 లక్షల అంగన్వాడి భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేసి ప్రజలందరికీ ప్రజా విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అదేవిధంగా మండల పరిధిలోని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కారేపల్లి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రతిభా రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ రామ్మూర్తి నాయక్ కురుసం సత్యనారాయణ మేదరి టోని బద్రు నాయక్ కడియాల సుధాకర్ భీముడు హీరాలాల్ వినోద్ వస్రాంరమేష్ సురేందర్ మణి మరియు కాంగ్రెస్ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ - బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు

**కారేపల్లి నీలగిరివార్త ప్రతినిధి సుమంత్**
కారేపల్లి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాలలో మంగళవారం నాడు భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అంబేద్కర్ మరియు బాబు రాజేంద్రప్రసాద్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ నవంబర్ 26 2015 నుండి భారత ప్రభుత్వం రాజ్యాంగం దినోత్సవాన్ని జరుపుకుంటుంది రాజ్యాంగ యొక్క విశిష్టతను మరియు ప్రపంచంలోనే లిఖిత రాజ్యాంగాన్ని మనమే కలిగి ఉన్నామని చాలా చక్కగా వివరించారు విద్యార్థులకు క్యూస్ మరియు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు రాజ్యాంగ ఫలాలను ఇప్పుడు అనుభవిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి బి వెంకటేష్ డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు ఎం రాంబాబు సిహెచ్ వెంకటేశ్వర్లు డి వీరన్న జి వీరన్న ఎం శివ ఏ ఎన్ ఎం శ్రావణి కుమారి పాఠశాల విద్యార్థులు అంబేద్కర్ వేషదారి ఎల్ సాగర్ రాజేంద్రప్రసాద్ యశ్వంన్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.